# సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేయాలి

**అమరావతి,ట్రైనెట్ న్యూస్:** తాను రాజీనామా చేస్తున్నానంటూ ఓ వాట్సాప్ ఛానల్‌లో వచ్చిన వార్తలపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు. ఈ వ్యవహారంపై సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు. దీంతో సంబంధిత వాట్సాప్ గ్రూపవ్ అడ్మిన్ స్పందిస్తూ.. క్షమాపణ చెప్పింది. పవన్ రాజీనామా చేస్తున్నారంటూ ఓ వార్తను సోషల్ మీడియాలో చూసి నిజానిజాలు తెలుసుకోకుండా, తొందరపాటుతో షేర్ చేసినట్లు పేర్కొంది. ఇది పొరపాటున, ఎలాంటి దురుద్దేశం లేకుండా జరిగిం దని వివరించింది.'ఈరోజు ఉదయం గ్రూప్‌లో నేను 'పవన్ కల్యాణ్ పదవికి రాజీనామా' చేస్తున్నారంటూ ఒక పోస్ట్ పెట్టడం జరిగింది. ఆ వార్త సోషల్ మీడియాలో చూసి, నిజానిజాలు పూర్తిగా నిర్ధారించుకోకుండా, తొందరపాటులో షేర్ చేయడం జరిగింది.

# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక


సంపుటి:01 | సంచిక:77 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | శుక్రవారం, అక్టోబర్ 23, 2026 | పేజీలు:12 | వెల:10రూ/-




## ఏపీ సీఎస్ పదవీకాలం పొడిగింపునకు కేంద్రం ఆమోదం

ఏపీ సీఎస్ సాయిప్రసాద్ పదవీకాలం పొడిగింపు.. చంద్రబాబు విజ్ఞప్తికి కేంద్రం ఓకే

మిగతాది 2లో

## ప్రజాస్వామ్య పరిరక్షణకు న్యాయపోరాటం చేయాలి

**వైసీపీ ముఖ్య నేతలతో ఆ పార్టీ అధినేత జగన్ భేటీ**



- స్థానిక ఎన్నికలకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో చర్చ
- చంద్రబాబు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతోందని ఆరోపణ

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** వైసీపీ అధినేత జగన్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరుగుతున్న హింస, అక్రమాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో ఈ భేటీ జరిగింది. చంద్రబాబు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతోందని ఆరోపించిన జగన్, ప్రజాస్వామ్య పరిరక్షణకు న్యాయపోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. "చంద్రబాబు వ్యవస్థీకృతంగా, ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతున్నారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నవారే హింసకు పాల్పడటం ఎక్కడా చూసి ఉండం. పోలీసులను వాడుకుని ఈ దారుణాలన్నీ చంద్రబాబు చేయిస్తున్నారు" అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినా క్షేత్రస్థాయిలో పరిస్థితి మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు.క్షేత్రస్థాయిలో వైసీపీ కార్యకర్తలు, నాయకులు ధైర్యం ప్రదర్శిస్తున్నారని జగన్ ప్రశంసించారు. "క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఘటనలపై ఆధారాల సేకరణ చాలా అవసరం. పటిష్ఠ ఆధారాలను కోర్టుల ముందు ఉంచడం ద్వారా న్యాయపోరాటం చేద్దాం. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎందాకైనా పోరాటం చేద్దాం" అని జగన్ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.

# పండుగ సాయన్న తన పోరాటంతో ఎందరికో ఆదర్శంగా నిలిచారు

**కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముదిరాజులే**




- సీఎం రేవంత్ కీలక ప్రకటన
- వివరాలు నమోదు కానివారు ప్రభుత్వానికి తెలియజేయాలని సూచన
- వచ్చే కేబినెట్‌లో కులగణన లెక్కలపై చర్చ
- ముదిరాజ్ నాయకులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని హామీ
- పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్య విగ్రహాల ఏర్పాటుకు హామీ

**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** తమ ప్రభుత్వంలో ముదిరాజ్‌లను భాగస్వాములను చేసే బాధ్యత తనదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముదిరాజులేనని.. వారు విశ్వాసనీయమైన వారని కొనియాడారు. భూస్వాములు పేదల భూములను ఆక్రమిస్తే పండుగ సాయన్న ఎదురుతిరిగారని చెప్పారు. పండుగ సాయన్నను అన్యాయంగా హత్య చేశారని.. ఆయన చనిపోయి వందేళ్లు దాటినా నేటికీ నాట్లు, కోతల సమయంలో పండుగ సాయన్న పాటలు వినిపిస్తున్నాయని తెలిపారు.

**పండుగ సాయన్న పేదలకు అండగా నిలిచారు..**

నాడు ఎన్టీఆర్ హయాంలో రూ. 2లకు

మిగతాది 2లో

## ప్రోటోకాల్ లేకుండా నేరుగా చంద్రబాబు నివాసానికి పవన్..



మిగతాది 2లో

- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల వ్యూహంపై ఇరువురు నేతల చర్చ

## మరోసారి మానవత్వం చాటుకున్న మంత్రి అనిత



**విశాఖపట్నం హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** ఏపీ హోం మంత్రి అనిత మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు విద్యార్థినులను ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. విశాఖపట్నంలోని ఆరిలోవ హెల్త్‌సిటీ బీఆర్‌టీఎస్ మార్గంలో రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూటీని బొలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థినులకు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో బీఆర్‌టీఎస్ రోడ్డు మీదుగా పాయకరావుపేట వెళ్తున్న మంత్రి అనిత రోడ్డు ప్రమాదాన్ని

మిగతాది 2లో

# విదేశాల్లో ఉన్నారుగా.. నా మాటలు వినిపించవ్వులే

**జార్జ్ సోరోస్ నుంచి క్లాసులు తీసుకునేందుకే రాహుల్ విదేశాలకు వెళ్లారన్న సంబిత్ పాత్రా**

- రాహుల్‌పై అమిత్ షా ఫైర్
- నిరసనల వేళ విదేశీ పర్యటనకు వెళ్లిన రాహుల్‌పై అమిత్ షా తీవ్ర విమర్శలు
- రాహుల్ విదేశీ పర్యటనలపై బీజేపీ నేతల వరుస ఆరోపణలు
- నిరసనలు కాదు.. గెలిచిన చోట ప్రణాళికలు చూపాలని విపక్షాలకు షా హితవు



**ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్:** ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆయనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మరో మూడు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని జోస్యం చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై ఇండియా కూటమి దేశవ్యాప్త నిరసనలు చేపట్టిన తరుణంలో రాహుల్ విదేశాల్లో ఉండటాన్ని బీజేపీ లక్ష్యంగా చేసుకుంది.ఢిల్లీలో యమునా నది ప్రక్షాళనకు సంబంధించిన రూ.8,941 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం అమిత్ షా ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "నేను మాట్లాడేది మీకు వినబడదని నాకు తెలుసు, మీరు ఎక్కడో విదేశాల్లో కూర్చున్నారు. ఎందుకు వెళ్లారో కూడా చెప్పరు, అది మీ వ్యక్తిగత విషయం.. కానీ ఢిల్లీకి తిరిగి వచ్చాక నా మాట

మిగతాది 2లో



# 2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించాలి

- వెంకయ్య నాయుడు

**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** దేశ ప్రజలందరికీ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అలాయ్ బలాయ్, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. 2047 నాటికి భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆకలి, దప్పులు లేని సమాజాన్ని నిర్మించడంతో పాటు అవినీతికి, అఘాయిత్యాలకు తావులేని దేశంగా భారత్‌ను అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.గతంలో భారతీయుల మధ్య ఉన్న విభేదాలను బ్రిటిష్ పాలకులు తమకు అనుకూలంగా మలుచుకుని దేశాన్ని పాలించారని, ఆ క్రమంలో మన సంస్కృతి, సంప్రదాయాలను దెబ్బతీశారని గుర్తుచేశారు.

## వైఎస్ అవినాశ్ రెడ్డి అరెస్ట్.. తీవ్ర ఉద్రిక్తత

**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక ఎన్నికల పర్వం అగ్గి రాజేస్తోంది. నామినేషన్ల ఘట్టం ప్రారంభమైన నాటి నుంచే మొదలైన ఉద్రిక్తతలు ఈరోజు తార స్థాయికి చేరాయి. వైసీపీ కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డిని పోలీసులు కాసేపటి క్రితం అదుపులోకి తీసుకున్నారు. ఈ పరిణామంతో కడప జిల్లాలో ఒక్కసారిగా రాజకీయ వేడి భగ్గుమంది.జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా పులివెందుల నియోజకవర్గంలో ఉద్రిక్తతలు తలెత్తవచ్చని నిఘా వర్గాల నుంచి సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలో, కడప నుంచి పులివెందులకు బయలుదేరిన ఎంపీ అవినాశ్ రెడ్డి, వైఎస్ ప్రకాశ్ రెడ్డి, జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి తదితరులను పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకున్నారు. శాంతిభద్రతల దృష్ట్యా పులివెందులకు వెళ్లరాదని సూచించారు.



మిగతాది 2లో

# 4000 మెగావాట్ల లక్ష్యం పూర్తి

- యాదాద్రి థర్మల్ ప్లాంట్: గ్రిడ్‌కు అనుసంధానమైన చివరి యూనిట్..
- ఎల్ నినో ప్రభావంతో పెరిగిన విద్యుత్ డిమాండ్‌కు ఊరట
- ప్లాంట్ నిర్మాణంపై గత ప్రభుత్వంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శలు

# ఉద్యాన హబ్‌గా వికారాబాద్ జిల్లా

**30 ఏళ్ల తర్వాత పెరిగిన సాగు**

**ఎల్‌నినో ప్రభావంలోనూ వేల ఎకరాల్లో..**



మిగతాది 2లో

దోమ మండలం మల్లేపల్లిలో కాకర సాగు

**వికారాబాద్,హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** దాదాపు 30 ఏళ్ల తర్వాత

# ఏపీ సీఎస్ పదవీకాలం పొడిగింపునకు కేంద్రం ఆమోదం

మొదటి పేజీ తరువాయి

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ పదవీకాలాన్ని పొడిగించిన కేంద్రం
- రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆరు నెలల పాటు సర్వీస్ పొడిగింపు
- 2027 మే 31వ తేదీ వరకు సీఎస్‌గా కొనసాగనున్న సాయి ప్రసాద్
- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:**అమరావతి:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జి. సాయిప్రసాద్ పదవీకాలాన్ని కేంద్ర ప్రభుత్వం మరో ఆరు నెలల పాటు పొడిగించింది. ఈ మేరకు కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (ఐశీూ) గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన 2027 మే 31వ తేదీ వరకు ఇదే హోదాలో కొనసాగనున్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పరిపాలనా సౌలభ్యం కోసం సీఎస్ పదవీకాలాన్ని పొడిగించాలని చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి కేంద్రం సానుకూలంగా స్పందించింది.1991 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన గోపీకృష్ణ సాయిప్రసాద్ ఈ ఏడాది నవంబర్ 30న పదవీ విరమణ చేయాల్సి ఉంది. అయితే, రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిపాలనాపరమైన అవసరాలు, ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణను దృష్టిలో ఉంచుకుని ఆయన సేవలను కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఈ క్రమంలో సెప్టెంబర్ 29న కేంద్రానికి ప్రత్యేకంగా ప్రతిపాదనలు పంపింది.ఈ ప్రతిపాదనలను పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం, ఆల్ ఇండియా సర్వీసెస్ నిబంధనలకు అనుగుణంగా ప్రత్యేక మినహాయింపులు ఇచ్చింది. డెత్-కమ్-రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూల్స్, 1958లోని రూల్ 16(1)కి సడలింపునిస్తూ, క్యాడర్ రూల్స్, 1960లోని రూల్ 3 ప్రకారం ఈ పొడిగింపును మంజూరు చేసింది. డిసెంబర్ 1, 2026 నుంచి మే 31, 2027 వరకు ఆయన పదవీకాలాన్ని పొడిగిస్తున్నట్లు కేంద్ర అండర్ సెక్రటరీ రాజేశ్ కుమార్ యాదవ్ సంతకంతో ఉత్తర్వులు వెలువడ్డాయి.

# ఉద్యాన హబ్‌గా వికారాబాద్ జిల్లా

మొదటి పేజీ తరువాయి

కూరగాయల సాగు చేపడుతున్నారు. వానాకాలం, ఎండాకాలం సీజన్లలో కలిపి ఈసారి సుమారు 75 వేల ఎకరాల్లో పండిస్తుండటం విశేషం. గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రాజధాని నగరం చుట్టూ.. మొయినాబాద్, చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్, శంషాబాద్ తదితర మండలాల్లో రైతులు విస్తృతంగా సాగుచేసేవారు. స్థిరాస్తి వ్యాపారం ఊపందుకున్న అనంతరం పరిస్థితి మారింది. కూరగాయలు, పూల సాగు గణనీయంగా తగ్గింది. వికారాబాద్ జిల్లా ఏర్పాటయ్యాక అక్కడ 5 లక్షల ఎకరాల్లో.. ప్రధానంగా పత్తి, వరి, కంది సాగుచేసేవారు. నవాబ్‌పేట, మోమిన్‌పేట మినహా మిగతా ప్రాంతాల్లో తమ అవసరాలకు మాత్రమే రైతులు కూరగాయలు, ఆకుకూరలు, పూలు ఉత్పత్తి చేసేవారు. క్రమంగా అన్నదాతలు పంథా మార్చుకుంటున్నారు. ఈసారి వానాకాలంలో దాదాపు 2 లక్షల ఎకరాల్లో పత్తి, 1.10-1.20 లక్షల ఎకరాల (వరకు వేర్వేరుగా వరి, కంది సాగు చేస్తున్నారు. తర్వాతి స్థానం కూరగాయలకు దక్కడం విశేషం.హైదరాబాద్ నగర జనాభాకు అవసరమైన కూరగాయలు.. శివారు జిల్లాలతోపాటు ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్‌ల నుంచి ఆశించినస్థాయిలో సరఫరా కావడం లేదు. దీంతో వికారాబాద్ జిల్లాకు చెందిన అన్నదాతలు ఆసక్తి చూపుతున్నారు. రాజధానికి 70-100 కి.మీ.లోపే కూరగాయల సాగుకు అనువైన భూములుండటంతో ఉత్పత్తులు పెంచుతున్నారు. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా



కావడంతో రాష్ట్రస్థాయి ఉద్యాన అధికారులు దృష్టి సారించారు. నెలలో ఒకటి, రెండు సార్లు పర్యటించి నేరుగా రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్నారు. మరోవైపు కొడంగల్, పరిగి, దోమ తదితర ప్రాంతాల నుంచి వ్యవసాయ ఉత్పత్తులను రాజధానికి తరలించేందుకు రోడ్డు సౌకర్యం, ఉద్యాన పంటల హబ్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించడంతో సాగు అనూహ్యంగా పెరుగుతోంది.

### మేలురకమైన నారు తెప్పించి..

నీటి కుంటలు, పందిళ్ల ఏర్పాటుకు 50%, డ్రిప్ పరికరాలకు 70-90 శాతం రాయితీ అందడంతోపాటు, తోటల ఏర్పాటుకు రాయితీపై నారు మొక్కలు, విత్తనాలు అందించడంతో రైతులు వాటిని అందిపుచ్చుకుంటున్నారు. జిల్లావ్యాప్తంగా 120 వరకు నర్సరీలు ఏర్పాటయ్యాయి. ఇవి ఏపీలోని గోదావరి జిల్లాల నుంచి మేలురకమైన నారును తీసుకొచ్చి రైతులకు అందిస్తున్నాయి.

# మరోసారి మానవత్వం చాటుకున్న మంత్రి అనిత

మొదటి పేజీ తరువాయి

గమనించి అక్కడికి వెళ్లారు. తీవ్ర గాయాలతో ఉన్న విద్యార్థినులకు తక్షణ సాయం అందించి ఆస్పత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ప్రమాదానికి కారణమైన బొలెరో వాహన డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను మంత్రి ఆదేశించారు. గతంలోనూ పలు ప్రమాదాల సమయంలో బాధితులకు అనిత సాయమందించారు.

# విదేశాల్లో ఉన్నారుగా.. నా మాటలు వినిపించవులే

మొదటి పేజీ తరువాయి

వినండి, మరో 30 ఏళ్ల పాటు మీ వంతు రాదు" అని అమిత్ షా చురకలంటించారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వియత్నాంలో ఉన్నట్లు సమాచారం.ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, దీనిలో జ్ఞానేశ్ కుమార్ పాత్ర ఉందని ఆరోపిస్తూ ఇండియా కూటమి పార్టీలు ఆందోళనలు చేస్తున్న సమయంలో రాహుల్ విదేశీ పర్యటనకు వెళ్లడంపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఢిల్లీలో నిరసనల్లో అబద్ధాలు చెప్పి అలసిపోయి, రాహుల్ విహారయాత్రకు వెళ్లారని బీజేపీ ఎద్దేవా చేసింది. ఆయన వియత్నాం విమానంలో ఉన్నట్లుగా చెబుతున్న ఒక వీడియోను 'ఎక్స్'లో షేర్ చేస్తూ.. "రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల వెనుక ఉన్న అజెండా ఏమిటి?" అని ప్రశ్నించింది.ఇదే అంశంపై బీజేపీ నేత సంబిత్ పాత్రా మాట్లాడుతూ.. పాలన మార్పునకు కుట్ర పన్నుతున్నారని, జార్జ్ సోరోస్ నుంచి క్లాసులు తీసుకోవడానికే రాహుల్ విదేశాలకు వెళ్లారని ఆరోపించారు. కాంగ్రెస్ నేత విరామం కోసం విదేశాలకు వెళుతున్నారా? లేక తన అరాచక సహాయకారులను కలవడానికి వెళుతున్నారా? అని మరో బీజేపీ నేత ప్రదీప్ భండారీ ప్రశ్నించారు.ఈ సందర్భంగా విపక్షాల ఓట్ల దొంగతనం ఆరోపణలను కూడా అమిత్ షా తిప్పికొట్టారు. చాలా రాష్ట్రాల్లో దశాబ్దాలుగా ప్రతిపక్షాలు అధికారంలో లేకుండా పోయాయని గుర్తుచేశారు. "నిరసనలు, ప్రదర్శనలతో ఏమీ సాధించలేరు. మీరు ఎక్కడైతే ఎన్నికయ్యారో అక్కడ ప్రజల కోసం ప్రణాళికలు తీసుకురండి" అని విపక్షాలకు హితవు పలికారు.

# 4000 మెగావాట్ల లక్ష్యం పూర్తి

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:**నల్గొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఐదో యూనిట్‌ను బుధవారం విజయవంతంగా గ్రిడ్‌కు అనుసంధానించారు. దీంతో 4,000 మెగావాట్ల మొత్తం సామర్థ్యంతో తలపెట్టిన ఈ భారీ ప్రాజెక్టులోని ఐదు యూనిట్ల ప్రక్రియ పూర్తయినట్లయింది.ఈ యూనిట్‌ను గ్రిడ్‌కు సింక్రనైజ్ చేసినట్లు తెలంగాణ జెన్‌కో సీఎండీ డాక్టర్ ఎస్. హరీశ్ వెల్లడించారు. ఈ ఘనత సాధించినందుకు భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్‌ఈఎల్), జెన్‌కో బృందాలను ఆయన అభినందించారు. వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించేందుకు అవసరమైన తదుపరి పరీక్షల నిమిత్తం, సింక్రనైజ్ చేసిన వెంటనే యూనిట్‌ను హ్యాండ్-ట్రిప్ చేశారు. త్వరలోనే ఈ యూనిట్‌లో పూర్తిస్థాయి వాణిజ్య ఉత్పత్తి ప్రారంభం కానుంది.ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ అనూహ్యంగా పెరిగింది. సాధారణంగా అక్టోబర్‌లో 15,000 మెగావాట్లుగా ఉండే డిమాండ్, ప్రస్తుతం వ్యవసాయ పంపుసెట్లు, పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా 20,003 మెగావాట్లకు చేరింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఐదో యూనిట్ అందుబాటులోకి రావడం జెన్‌కోకు పెద్ద ఊరటనిస్తోంది.కాగా, బొగ్గు గనులకు దూరంగా ఈ ప్లాంట్‌ను నిర్మించడంపై డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు సంధించారు. దీనివల్ల బొగ్గు రవాణాకే అదనంగా రూ. 40,000 కోట్ల భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల మార్గనిర్దేశంలోనే ఈ విజయం సాధ్యమైందని అధికారులు తెలిపారు.

# విజయసాయి రెడ్డి ఇంటికి వైఎస్ షర్మిల..

- రాజకీయ వర్గాల్లో ఆసక్తి
- తన కుమార్తె వివాహానికి హాజరు కావాలని ఆహ్వానం
- జగన్‌తో విభేదించిన ఇద్దరు నేతల భేటీతో మొదలైన చర్చ
- భవిష్యత్తులో ఇద్దరూ కలిసి పనిచేస్తారనే ఊహాగానాలు



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:**ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో వైసీపీలో కీలక నేతలుగా పని చేసి, ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి రాజకీయంగా దూరంగా ఉంటున్న ఈ ఇద్దరు భేటీ కావడం ఏపీ రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారి తీసింది.బుధవారం విజయసాయి రెడ్డి ఇంటికి వెళ్లిన షర్మిల, తన కుమార్తె అంజలి వివాహ ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేశారు. కుటుంబసమేతంగా వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య స్నేహపూర్వక సంభాషణ జరిగింది. షర్మిల ఉద్దేశం వివాహ ఆహ్వానం అందజేయడం అయినప్పటికీ రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో వీరిద్దరి భేటీకి రాజకీయ ప్రాధాన్యత ఏర్పడింది.విజయసాయి రెడ్డి వైసీపీని వీడిన తర్వాత జగన్‌మోహన్ రెడ్డిపైనా, ఆ పార్టీ విధానాలపైనా తీవ్ర విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. నిజమైన రెడ్డి సామాజికవర్గానికి న్యాయం జరగలేదని ఆరోపిస్తూ, త్వరలో కొత్త పార్టీ పెట్టనున్నట్లు కూడా ఆయన ప్రకటించారు.కాగా, షర్మిల అందించిన వెడ్డింగ్ ఇన్విటేషన్‌పై విజయసాయి ఎక్స్ వేదికగా స్పందించారు. "డాక్టర్ వైయస్సార్‌గారి మనుమరాలు, శ్రీమతి షర్మిలమ్మ కుమార్తె అయిన "చిరంజీవి అంజలి" Wedding Invitation ఇచ్చి కుటుంబ సమేతంగా వచ్చి వధూవరు లను ఆశీర్వదించాల్సిందిగా శ్రీమతి షర్మిలమ్మ ఈరోజు ఆహ్వానించారు" అని విజయసాయి పేర్కొన్నారు.

## ప్రొటోకాల్ లేకుండా నేరుగా చంద్రబాబు నివాసానికి పవన్..

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఊహించని, ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎలాంటి అధికారిక హంగు ఆర్భాటాలు లేకుండా అత్యంత సాధారణ వ్యక్తిలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి చేరుకున్నారు. సైరన్ మోగించే కాన్వాయ్ గానీ, భద్రతా సిబ్బంది గానీ లేకుండా ఆయన నేరుగా సీఎం ఇంటికి వెళ్లడం అందరినీ ఆశ్చర్యపరిచింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన కొన్ని గంటల్లోనే ఈ భేటీ జరగడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు వేయలేకపోయిన వారికి మరో 48 గంటల సమయం ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఈసీ) సుప్రీంకోర్టు సూచించడమే ఈ ఆకస్మిక సమావేశానికి ప్రధాన కారణం. ఈ ఆదేశాల నేపథ్యంలో రాష్ట్రంలో 19 మున్సిపాలిటీలతో పాటు జరగబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియపై ఎలాంటి ప్రభావం పడుతుందనే అంశంపై చంద్రబాబు, పవన్ లోతుగా చర్చించారు. న్యాయస్థానం ఆదేశాలను అమలు చేస్తూనే, ఈ పరిణామాన్ని అవకాశంగా తీసుకుని వైసీపీ చేసే రాజకీయ ప్రచారాన్ని ఎలా తిప్పికొట్టాలనే దానిపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా మంతనాలు జరిపినట్లు తెలుస్తోంది.ఈ భేటీలో ముఖ్యంగా పరిషత్ ఎన్నికలే ప్రధాన అజెండాగా నిలిచాయి. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో టీడీపీ - జనసేన - బీజేపీ కూటమి అభ్యర్థుల మధ్య సీట్ల సర్దుబాటు, నామినేషన్ల ప్రక్రియలో అనుసరించాల్సిన వ్యూహాలపై వారు ఒక అవగాహనకు వచ్చారు. గతంలో మున్సిపల్ ఎన్నికల సమయంలో వైసీపీ సృష్టించిన నాటకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి అలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పక్కా ప్రణాళికతో నామినేషన్ల ఘట్టాన్ని పూర్తి చేయాలని నిర్ణయించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించి, గ్రామ స్థాయిలో కూటమి ఓటు బ్యాంకును పటిష్ఠం చేసుకుంటూ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ఉమ్మడి కార్యాచరణను ఖరారు చేశారు.డిప్యూటీ సీఎం హోదాలో ఉన్నప్పటికీ పవన్ కళ్యాణ్ కేవలం పార్టీ పనుల కోసమే ప్రొటోకాల్‌ను పక్కనపెట్టి వచ్చారని జనసేన వర్గాలు చెబుతున్నాయి. క్లిష్టమైన రాజకీయ పరిస్థితుల్లో అధికారిక హంగుల కన్నా, పక్కా వ్యూహంతో ముందుకు సాగడమే ముఖ్యమనే బలమైన సందేశాన్ని ఈ చర్య ద్వారా పవన్ తన శ్రేణులకు పంపించారు. ఈ భేటీ ద్వారా పరిషత్ ఎన్నికల్లో వైసీపీ ఎత్తుగడలను సమర్థంగా ఎదుర్కొనేందుకు కూటమి సిద్ధంగా ఉందని చంద్రబాబు, పవన్ స్పష్టం చేశారు.

# పండుగ సాయన్న తన పోరాటంతో ఎందరికో ఆదర్శంగా నిలిచారు

మొదటి పేజీ తరువాయి

కిలో బియ్యం ఇస్తే.. తాము ఇప్పుడు సన్నబియ్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 3.48 కోట్ల మందికి నేడు సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఈరోజు (శుక్రవారం) హైదరాబాద్‌లో పండుగ సాయన్న జయంతి సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని, మాట్లాడారు. నిజాం హయాంలో దొరలు.. పేదల భూములను ఆక్రమిస్తుంటే వారికి అండగా పండుగ సాయన్న నిలిచారని ప్రశంసించారు. దొరలకు వ్యతిరేకంగా తాను ఓ దళాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. సాయన్న ప్రజలకు ధాన్యం పంచడమే కాదని, పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం చేశారని కొనియాడారు. ఆయనను నిజాం పోలీసులు అరెస్టు చేస్తే నాటి వనపర్తి మహారాణి పెద్దఎత్తున నిధులు చెల్లించి విడిపించారని తెలిపారు.

### మా ప్రభుత్వం కులగణన చేపట్టింది..

బ్రిటిష్ హయాంలో కులగణన చేశారని.. వందేళ్ల తర్వాత తమ ప్రభుత్వం కులగణన చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. కులగణన చేసినందుకనే ఈ రోజు బలంగా ప్రతి కులం.. తమ గళం వినిపిస్తోందని అన్నారు. ఎవరైనా కులగణనలో తమ జనాభా తక్కువగా ఉందని భావిస్తే పూర్తి వివరాలిస్తే లెక్కలను సవరిస్తామని చెప్పారు. లెక్కలు లేనందునే ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏ కు మార్చలేకపోయారని అన్నారు. ఈ అంశంపై వచ్చే క్యాబినెట్ భేటీలో చర్చిస్తామని మాటిచ్చారు. మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి, పూర్తిస్థాయిలో అధ్యయనం చేయిస్తామని వెల్లడించారు. ఈ అంశంపై ఇతర కులాలకు ఉన్న అపోహలు, అనుమానాలు నివృత్తి చేయాల్సి ఉందని తెలిపారు.

### జఠిలమైన ఎస్సీ వర్గీకరణను అమలు చేశాం..

జఠిలమైన ఎస్సీ వర్గీకరణను అమలు చేశామని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. బీసీ కులగణన చేపట్టామని అన్నారు. తాను గతంలో టీపీసీసీ అధ్యక్షుడిని కాగానే శ్రీహరి ముదిరాజ్‌ను డీసీసీ ప్రెసిడెంట్‌గా నియమించానని తెలిపారు. శ్రీహరికి ఎమ్మెల్యే టికెట్



ఇచ్చానని.. మంత్రిని చేశానని వ్యాఖ్యానించారు. నీలం మధుకు ఎంపీ టికెట్ ఇచ్చానని తెలిపారు. ముదిరాజ్‌లకు ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చే అంశాన్ని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సూచించారు.

### ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నాం..

గత ప్రభుత్వాలు చేసిన సంక్షేమానికి.. తమ పాలనలో రెట్టింపు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ వచ్చాక రాష్ట్ర గీతాన్ని అధికారికంగా ప్రకటించామని తెలిపారు. గత పాలకులు చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్నల చరిత్రను కనుమరుగు చేశారని అన్నారు. ట్యాంక్ బండ్‌పై పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్యల విగ్రహాలను ఆవిష్కరిస్తామని తెలిపారు. పండుగ సాయన్న, గద్దర్, అందెశ్రీ వంటి వారు జీవితమంతా సమాజం కోసమే జీవించారని కొనియాడారు. బహుజనుల జీవితాలు బాగుపడాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికలు ఎంతో కీలకమని.. ఆ ఎన్నికల్లో రాహుల్‌కి అండగా ముదిరాజ్‌లు నిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.నిరుపేదలు, బహుజనులకు అండగా వారి భూములను రక్షించాలని, జమీందార్లు, జాగీర్దార్లు, భూస్వాములకు వ్యతిరేకంగా పౌరుషంతో నేలకొరిగినా ఫరవాలేదని సర్వం ఒడ్డి పండుగ సాయన్న పోరాటం చేశారని కొనియాడారు. నిరుపేదలు పండుగ సాయన్న పేరును జానపదాల రూపంలో పల్లెల్లో ఇప్పటికీ స్మరిస్తారని చెప్పారు.ఆ గొప్ప పోరాటయోధుడు పాలమూరు బిడ్డ అయినందుకు నాకెంతో గర్వకారణంగా ఉందన్నారు. జాతి మొత్తం తలెత్తుకునే విధంగా చరిత్ర పుటల్లో పండుగ సాయన్నకు ఒక పేజీ ఉండాలి. సమాజానికి ఉపయోగపడేది ఏదైనా తక్షణ నిర్ణయం తీసుకుంటానని చెప్పారు.రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు గురించి ముఖ్యమంత్రి గారు ప్రస్తావిస్తూ.. గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలు వేటినీ రద్దు చేయకపోగా వాటిని మరింత మెరుగ్గా రెండింతలు చేసి అమలు చేస్తున్నామని వివరించారు.గతంలో 2 రూపాయలకే కిలో బియ్యం పథకం ఉంటే ఇప్పుడు రాష్ట్రంలో 3.48 కోట్ల మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత కరెంటిస్తే, ఇప్పుడు 200 యూనిట్ల లోపు వినియోగదారులు 55 లక్షల కుటుంబాలకు ఉచితంగా గృహవిద్యుత్ ఇస్తున్నాం.రూ. 2 లక్షలున్న రాజీవ్ ఆరోగ్యశ్రీని పరిమితిని రూ. 10 లక్షలకు పెంచాం. రైతు భరోసా రూ. 10 వేలు ఉంటే రూ. 12 వేలకు పెంచి ఇస్తున్నాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. అందుకోసం ప్రభుత్వం ఇప్పటికే రూ. 14 వేల కోట్లకు పైగా వెచ్చించింది. 25 లక్షలకు పైగా రైతులకు రూ. 2 లక్షల మేరకు రుణమాఫీ చేశాం. నిరుపేదలకు 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి ఏ పథకం ఆపలేదు. మంచి పని ఎవరు చేసినా వాటిని మరింత మెరుగ్గా చేసి అమలు చేశామే తప్ప ఏ ఒక్కటీ ఆపలేదు అని స్పష్టం చేశారు.సర్వాయి పాపన్న గౌడ్, దొడ్డి కొమురయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, జ్యోతీరావు పూలే, చాకలి ఐలమ్మ ఎంతో మంది బహుజనుల కోసం పోరాడిన యోధులని గుర్తుచేశారు. కొందరు పోరాటయోధుల చరిత్రను కనుమరుగు చేశారు. జాతి కోసం జీవితాంతం తపించి, సర్వం త్యాగం చేసిన వారికి చరిత్రలో స్థానం లేకపోతే, ఈ నేల ఉన్నా లేకపోయినా ఒకటే అని వ్యాఖ్యానించారు.

# నేల తల్లిని సంరక్షించుకుంటేనే భవిష్యత్ తరాలకు ఆహార భద్రత -- మంత్రి తుమ్మల

## ఖేత్ బచావో అభియాన్‌తో భూసార పరిరక్షణ, సుస్థిర వ్యవసాయానికి శ్రీకారం

-రసాయన ఎరువులు, పురుగుమందులను శాస్త్రీయ పద్ధతుల్లోనే వినియోగించాలిలి
-వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పంటల సాగులో మార్పులు చేసుకోవాలిలి
-సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలిలి
-పంట వ్యర్థాలను కాల్చకుండా మల్చింగ్‌కు వినియోగించాలి.. నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి






**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**

నేల తల్లిని సంరక్షించుకుంటేనే భవిష్యత్ తరాలకు ఆహార భద్రత కల్పించగలమని, భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోకుండా వ్యవసాయంలో ఆశించిన దిగుబడులు సాధించడం సాధ్యం కాదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నేల సారాన్ని పరిరక్షించడం, పంట భూములను సంరక్షించడం, ప్రకృతి వనరులను సమర్థవంతంగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమంతో పాటు భవిష్యత్ వ్యవసాయాన్ని దృష్టిలో పెట్టుకొని భూసార పరిరక్షణకు ప్రాధాన్యతనివ్వాలని స్పష్టం చేశారు. గురువారం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఖేత్ బచావో అభియాన్' (సాగు భూమి సంరక్షణ) కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ భూముల పరిరక్షణ, భూసార పరీక్షలు, నీటి పొదుపు, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ఎంపిక, సేంద్రీయ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం, పంట వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై రైతులకు కీలక సూచనలు చేశారు. భవిష్యత్ తరాలకు సారవంతమైన భూములను అందించాలంటే వ్యవసాయ పద్ధతుల్లో శాస్త్రీయ మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందని, ఋతుపవనాల తగ్గుదల, భూతాపం పెరుగుదల, వర్షపాతం అసమానతలు, వర్షాలు సకాలంలో కురవకపోవడం వంటి పరిస్థితులు వ్యవసాయంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని వివరించారు. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల సాగులో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూమి స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులను అవసరానికి మించి వినియోగించకుండా వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన మోతాదుల్లోనే ఉపయోగించాలని మంత్రి స్పష్టం చేశారు. అధిక మోతాదుల్లో రసాయనాల వినియోగం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు పర్యావరణంపై ప్రతికూల ప్రభావాలు పడే ప్రమాదం ఉందని తెలిపారు. పంటల్లో రసాయనాల అవశేషాలు పెరిగితే ఆహార నాణ్యత, భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను పాటిస్తూ, సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ విధానాలను అనుసరించాలని సూచించారు. ప్రతి రైతు తప్పనిసరిగా తన వ్యవసాయ భూమికి భూసార పరీక్షలు చేయించుకోవాలని మంత్రి కోరారు. నేలలో ఉన్న పోషకాల స్థాయిని తెలుసుకొని, ఏ పంటకు ఎలాంటి ఎరువులు ఎంత మోతాదులో అవసరమో నిర్ధారించుకున్న తర్వాతే వాటిని వినియోగించాలని సూచించారు. దీనివల్ల అనవసరమైన ఎరువుల ఖర్చును తగ్గించుకోవడంతో పాటు నేల సారాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి గ్రామం, ప్రతి రైతు భూమికి సంబంధించిన భూసార పరీక్షల వివరాలను క్రమబద్ధంగా నమోదు చేసి, రికార్డులను నిర్వహించాలని ఆదేశించారు. భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా రైతులకు అవసరమైన సలహాలు అందించాలని, నేల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించే విధానాన్ని బలోపేతం చేయాలని సూచించారు. రైతులను సేంద్రీయ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహించడంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు కీలక పాత్ర పోషించాలని మంత్రి పేర్కొన్నారు. సేంద్రీయ పద్ధతులు, జీవ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, పంట మార్పిడి వంటి విధానాల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కేవలం సూచనలు ఇవ్వడమే కాకుండా క్షేత్రస్థాయిలో రైతులకు ఉపయోగపడే ప్రదర్శనలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసి, తక్కువ పెట్టుబడితో స్థిరమైన దిగుబడులు సాధించేలా మార్గనిర్దేశం చేయాలని అధికారులకు సూచించారు.

భూగర్భ జలాలు రోజురోజుకూ తగ్గిపోతున్న నేపథ్యంలో నీటి వినియోగంలో రైతులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి అన్నారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ, తక్కువ నీటితో పండే పంటలకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహించాలని, నీటి ప్రతి చుక్కను సమర్థవంతంగా వినియోగించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సాగునీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో భూమి రకం, నీటి వసతి, స్థానిక వాతావరణ పరిస్థితులను బట్టి రెండు మూడు తడులతో పండే స్వల్పకాలిక పంటలు, అపరాల పంటలను సాగు చేసుకునేలా రైతులకు సలహాలు ఇవ్వాలని సూచించారు. రైతులకు మెరుగైన ఆదాయం కల్పించడంతో పాటు నీటి వినియోగాన్ని తగ్గించే దిశగా పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి పేర్కొన్నారు. సంప్రదాయ పంటలతో పాటు ప్రాంతానికి అనుకూలమైన ఉద్యాన పంటలను సాగు చేసే అవకాశాలను రైతులకు వివరించాలని సూచించారు. రైతులు పెట్టుబడి వ్యయం తగ్గించడం, నీటిని ఆదా చేయడం, పంటకు మార్కెట్‌లో లభించే ధర, నికర ఆదాయం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయం చేయాలని సూచించారు.

వర్షపు నీటిని వృథా కాకుండా ఒడిసిపట్టుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకునే చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు. వ్యవసాయ క్షేత్రాల్లో ఫామ్ పాండ్స్ ఏర్పాటు చేసుకొని వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని, పొలాల్లోకి నీరు ఇంకేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుద్ధరణ, నేల కోత నివారణ వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వాగుల్లో ఇసుకను అధికంగా తీయడం వల్ల నీటి నిల్వలు, భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొంటూ, సహజ నీటి వనరులను సంరక్షించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.

పంట కోతల అనంతరం మిగిలే వ్యర్థాలను కాల్చివేయడం వల్ల నేలలోని ఉపయోగకరమైన సూక్ష్మజీవులకు నష్టం కలగడంతో పాటు గాలి కాలుష్యం పెరిగే ప్రమాదం ఉందని మంత్రి తెలిపారు. పంట వ్యర్థాలను కాల్చకుండా వాటిని మల్చింగ్‌కు వినియోగించాలని, నేలలో తేమ నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంట వ్యర్థాలను సక్రమంగా వినియోగించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడవచ్చని పేర్కొన్నారు. వ్యవసాయంతో పాటు పశుపోషణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, పశువులకు అవసరమైన పశుగ్రాసం పెంపకాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. పంట అవశేషాలను పశు గ్రాసంగా ఉపయోగించుకునే అవకాశాలను కూడా రైతులు పరిశీలించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణను విస్తృతంగా వినియోగించడం ద్వారా రైతుల శ్రమ, పెట్టుబడి వ్యయాన్ని తగ్గించవచ్చని మంత్రి అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద అర్హులైన రైతులతో పాటు రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు (ఎఫ్‌పీఓలు) కూడా వ్యవసాయ పనిముట్లు అందిస్తామని తెలిపారు. ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. చిన్న, సన్నకారు రైతులకు సమూహాల ద్వారా వ్యవసాయ యంత్రాలు అందుబాటులోకి తీసుకురావడం వల్ల సాగు పనులు సకాలంలో పూర్తి చేసుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఖేత్ బచావో అభియాన్‌ను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, వ్యవసాయ భూముల పరిరక్షణకు నిరంతరం కొనసాగాల్సిన ఉద్యమంగా తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారులు మండలాల వారీగా కార్యాచరణ రూపొందించి, గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులకు ఎప్పటికప్పుడు శాస్త్రీయ సాంకేతిక సలహాలు అందిస్తూ, వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు పద్ధతులను అవలంబించేలా ప్రోత్సహించాలని తెలిపారు.

నేల ఆరోగ్యం, నీటి సంరక్షణ, పంటల వైవిధ్యీకరణ, సేంద్రీయ వ్యవసాయం, పంట వ్యర్థాల సమర్థ వినియోగం వంటి అంశాలపై రైతుల్లో అవగాహన పెంపొందించడం ద్వారా వ్యవసాయాన్ని మరింత స్థిరమైన, లాభదాయకమైన రంగంగా తీర్చిదిద్దవచ్చని మంత్రి పేర్కొన్నారు. రైతులు ప్రకృతి వనరులను కాపాడుకుంటూ, శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ తెలివిగా వ్యవసాయం చేయాలని సూచించారు. వ్యవసాయ భూములను సంరక్షించడం, నేల సారాన్ని పెంపొందించడం, నీటి వనరులను కాపాడుకోవడం వంటి లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఖేత్ బచావో అభియాన్‌ను విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

## ప్రపంచ భాగస్వామ్యాలతో వ్యవసాయ ఉన్నత విద్యకు కొత్త దిశ

### పరిశ్రమలు--విద్యాసంస్థల అనుసంధానం బలోపేతం కావాలి: డాక్టర్ ఎం.ఎల్. జాట్

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**

వాతావరణ మార్పులు, సహజ వనరుల క్షీణత, జీవవైవిధ్య నష్టం వంటి ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేలా వ్యవసాయ ఉన్నత విద్యను పునర్‌రూపకల్పన చేయాలని వ్యవసాయ పరిశోధన, విద్యా విభాగం (డేర్) కార్యదర్శి, భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం.ఎల్. జాట్ పిలుపునిచ్చారు. పోషకమైన, ఆరోగ్యకరమైన ఆహారానికి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చగల నిపుణులను తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని డెస్ మొయిన్స్‌లో వరల్డ్ ఫుడ్ ప్రైజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న '2026 నార్మన్ ఇ. బోర్లాగ్ ఇంటర్నేషనల్ డైలాగ్' సందర్భంగా ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన వర్చువల్‌గా ప్రసంగించారు. భారత జాతీయ వ్యవసాయ శాస్త్రాల అకాడమీ (నాస్) అధ్యక్షుడి హోదాలో భారత వ్యవసాయ రంగ ప్రవాసులను ఉద్దేశించి మాట్లాడారు.

వ్యవసాయాన్ని కేవలం ఉత్పత్తికే పరిమితం చేయకుండా సమగ్ర వ్యవసాయ--ఆహార వ్యవస్థలు, విలువ గొలుసు దృక్పథంతో ముందుకు తీసుకెళ్లాలని జాట్ సూచించారు. మారుతున్న అవసరాలకు అనుగుణంగా విద్య, పరిశోధనల్లో మార్పులు తీసుకురావాలన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో మానవ వనరులను తీర్చిదిద్దేందుకు విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య సహకారం మరింత బలోపేతం కావాలని పేర్కొన్నారు. రైతులకు తోడ్పాటుతో సహా వ్యవసాయ--ఆహార విలువ గొలుసు అంతటా పరిశ్రమల భాగస్వామ్యం పెరగాలన్నారు.

వ్యవసాయ పరిశోధన, అభివృద్ధిలో కీలక సమస్యల పరిష్కారానికి విధానపరమైన చర్చలు,



విధాన పత్రాలు ప్రాధాన్యం కలిగి ఉన్నాయని వివరించారు. పరిశోధకులు, విధాన నిర్ణేతలు, విద్యాసంస్థలు, పరిశ్రమలు, ఇతర భాగస్వాములు కలిసి ఉమ్మడి పరిష్కారాలను రూపొందించాలని కోరారు. విదేశాల్లోని భారత వ్యవసాయ నిపుణులను దేశీయ పరిశోధన, విద్యాసంస్థలతో అనుసంధానించడం ద్వారా అంతర్జాతీయ విజ్ఞాన మార్పిడికి అవకాశాలు విస్తరిస్తాయని జాట్ తెలిపారు. ప్రపంచ సంస్థలతో భారత్‌కు ఉన్న దీర్ఘకాల భాగస్వామ్యాలు పరస్పర అభ్యసనానికి, శాస్త్రీయ పురోగతిని పంచుకోవడానికి దోహదపడుతున్నాయన్నారు.

కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కాస్ట్)తో కుదిరిన అవగాహన ఒప్పందాన్ని ప్రస్తావిస్తూ, వ్యవసాయ పరిశోధన, సామర్థ్యాభివృద్ధి, విజ్ఞాన మార్పిడిలో కొత్త అవకాశాలకు ఇది మార్గం సుగమం చేస్తుందని పేర్కొన్నారు. బలమైన అంతర్జాతీయ భాగస్వామ్యాలు ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాల్లో వ్యవసాయ విద్య, పరిశోధన, విస్తరణ సేవల పురోగతికి తోడ్పడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాస్ తరఫున అకాడమీ కార్యదర్శి డాక్టర్ బి.ఎస్. ద్వివేది, విదేశీ వ్యవహారాల కార్యదర్శి డాక్టర్ కరీమ్ మెరెడియా, పశ్చిమార్ధగోళ అంతర్జాతీయ విభాగం కన్వీనర్ డాక్టర్ పి.వి. వరప్రసాద్ ప్రాతినిధ్యం వహించారు.

# మాల్దీవులకు భారత నౌకాదళ శిక్షణ నౌకలు

## సముద్ర భద్రత సహకారం బలోపేతమే లక్ష్యం



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**

భారత నౌకాదళానికి చెందిన మొదటి శిక్షణ స్క్వాడ్రన్ నౌకలు మాల్దీవులకు చేరుకున్నాయి. సుదూర శిక్షణ మోహరింపులో భాగంగా ఐఎన్ఎస్ తీర్, ఐఎన్ఎస్ సుజాతతోపాటు భారత తీరరక్షక దళ నౌక సారథి అక్టోబర్ 21న మాలే తీరానికి చేరుకున్నాయి. మాల్దీవుల జాతీయ రక్షణ దళం (ఎంఎన్‌డీఎఫ్) వీటికి ఘనస్వాగతం పలికింది.

పర్యటనలో భాగంగా మొదటి శిక్షణ స్క్వాడ్రన్ సీనియర్ అధికారి మాల్దీవుల రక్షణ దళాధిపతి, తీరరక్షక దళ కమాండెంట్‌తో సమావేశమయ్యారు. భారత నౌకాదళం--ఎంఎన్‌డీఎఫ్ మధ్య నిరంతర సంప్రదింపులు, వివిధ రంగాల్లో సముద్ర సహకారాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. మాల్దీవుల్లో భారత హైకమిషనర్ జి. బాలసుబ్రమణియంను కూడా కలిశారు.

శిక్షణ పరస్పర మార్పిడిలో భాగంగా భారత స్క్వాడ్రన్ శిక్షణార్థులు గిరిఫుషి శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఇరు దళాల మధ్య స్నేహ సంబంధాలు, పరస్పర అవగాహన పెంపొందించేందుకు ఒకరి నౌకలను మరొకరు సందర్శించడం, క్రీడా పోటీలు, సామాజిక పరస్పర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

భద్రత, ప్రాంతీయ అభివృద్ధికి పరస్పర సమగ్ర సహకారాన్ని ప్రోత్సహించే 'మహాసాగర్' దృక్పథానికి అనుగుణంగా ఈ పర్యటన కొనసాగుతోంది. ఇరు దేశాల నౌకాదళాలు సమన్వయంతో పనిచేసే సామర్థ్యాన్ని పెంపొందించడంతోపాటు సముద్ర సంబంధాలను మరింత పటిష్ఠం చేయడానికి ఈ పర్యటన దోహదపడనుంది.

# కాలానుగుణంగా చట్ట సంస్కరణలు జరగాలి

## కాలం చెల్లిన చట్టాలను రద్దు చేయాలి: ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్




**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**

మారుతున్న కాలానికి అనుగుణంగా చట్ట సంస్కరణలు చేపట్టాలని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. సమర్థవంతమైన పాలన కోసం కాలం చెల్లిన చట్టాలను రాష్ట్రాలు రద్దు చేయాలని సూచించారు. భారత న్యాయ కమిషన్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన 'సహకార సమాఖ్య విధానం--చట్ట సంస్కరణలు: జాతీయ, రాష్ట్ర దృక్పథం' సదస్సును గురువారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రతి పౌరుడికి న్యాయబద్ధమైన, సురక్షితమైన, గౌరవప్రదమైన జీవితాన్ని కల్పించడమే చట్టాల అంతిమ లక్ష్యమని స్పష్టం చేశారు. చట్ట సంస్కరణలు మారుతున్న కాలానికి అనుగుణంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. బలమైన రాష్ట్రాలు బలమైన కేంద్రానికి దోహదపడతాయని రాధాకృష్ణన్ పేర్కొన్నారు. సహకార పాలన ద్వారానే రాజ్యాంగ ఆదర్శాలను ప్రజా ప్రయోజనాలుగా మలచవచ్చని ఉద్ఘాటించారు.

# నవంబర్ 28 నుంచి కాశీ తమిళ సంగమం 5.0

## డిసెంబర్ 12 వరకు కార్యక్రమాలు.. 'తిరుక్కురళ్‌ను అధ్యయనం చేద్దాం' ఇతివృత్తంతో నిర్వహణ

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**

తమిళనాడు--కాశీ మధ్య ప్రాచీన సాంస్కృతిక, నాగరికత సంబంధాలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో కాశీ తమిళ సంగమం ఐదో విడతను నవంబర్ 28 నుంచి డిసెంబర్ 12 వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు నమోదు పోర్టల్‌ను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ౧౦ ప్రారంభించారు. ఈ ఏడాది 'తిరుక్కురళ్ పయిల్వోమ్--తిరుక్కురళ్ అభ్యాస్ కరేన్' (తిరుక్కురళ్‌ను అధ్యయనం చేద్దాం) అనే ఇతివృత్తాన్ని ఎంచుకున్నారు.

ఈ సందర్భంగా జోషి మాట్లాడుతూ.. ప్రాచీన కాలం నుంచే భారతదేశంలో బలమైన సాంస్కృతిక ఐక్యత ఉందన్నారు. సంప్రదాయ యాత్రల్లో భాగంగా ప్రజలు కాశీ, రామేశ్వరం సందర్శించడం ఉత్తర--దక్షిణ భారత ప్రాంతాల మధ్య ఉన్న అనుబంధానికి నిదర్శనమని పేర్కొన్నారు. దేశ సమైక్యతను బలోపేతం చేయడంలో, ఉమ్మడి నాగరికత వారసత్వాన్ని చాటిచెప్పడంలో కాశీ తమిళ సంగమం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.



విద్యార్థులు, ఉపాధ్యాయులు, రచయితలు, వివిధ వృత్తుల నిపుణులు, రైతులు, కళాకారులు, మహిళలు, ఆధ్యాత్మిక పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. సంగమం లక్ష్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఉన్నత విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు.

**ఏడు బృందాలుగా 1,400 మంది**

తమిళనాడు నుంచి సుమారు 1,400 మందిని ఎంపిక చేసి, ఒక్కో బృందంలో దాదాపు 200 మంది చొప్పున ఏడు బృందాలుగా యాత్రకు తీసుకెళ్లనున్నారు. ప్రతి బృందం ఎనిమిది రోజుల పర్యటనలో పాల్గొంటుంది. ఇందులో నాలుగు రోజులు ప్రయాణానికి, మరో నాలుగు రోజులు సందర్శనలు, ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలకు కేటాయించారు. వారణాసి, ప్రయాగ్‌రాజ్, అయోధ్యలో సాంస్కృతిక, విద్యా, రంగాలవారీ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తిరుక్కురళ్‌లోని నైతిక విలువలను యువతకు చేరువ చేయడం ఈ విడత ప్రత్యేకత. బహుభాషా వనరులు, విద్యా కార్యక్రమాలు, ప్రజా అవగాహన ద్వారా తిరుక్కురళ్‌ను చదవడం, అర్థం చేసుకోవడం, అందులోని విశ్వజనీన విలువలను నిత్యజీవితంలో ఆచరించడాన్ని ప్రోత్సహించనున్నారు. 2022లో ప్రారంభమైన కాశీ తమిళ సంగమం గత నాలుగు విడతల్లో రెండు ప్రాంతాల మధ్య భాష, విజ్ఞానం, సంప్రదాయాలు, జీవన అనుభవాల పరస్పర మార్పిడికి వేదికగా నిలిచింది. కేంద్ర విద్యాశాఖ ఉన్నత విద్యా విభాగం ఆధ్వర్యంలో ఐఐటీ మద్రాస్, బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, చెన్నైలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# న్యూఢిల్లీలో నవంబర్ 13, 14న 'ఏపీఏసీ--23' సదస్సు

## 15 ఏళ్ల తర్వాత భారత్‌లో ఆసియా--పసిఫిక్ ఆటోమోటివ్ ఇంజినీరింగ్ సమ్మేళనం

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**
ఆటోమొబైల్, రవాణా సాంకేతిక రంగాల్లో నూతన ఆవిష్కరణలపై చర్చించేందుకు న్యూఢిల్లీ వేదిక కానుంది. ఎస్ఏఈ ఇండియా ఆధ్వర్యంలో 23వ ఆసియా--పసిఫిక్ ఆటోమోటివ్ ఇంజినీరింగ్ కాన్ఫరెన్స్ 'ఏపీఏసీ--23' నవంబర్ 13, 14 తేదీల్లో యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్నారు. 15 ఏళ్ల విరామం తర్వాత ఎస్ఏఈ ఇండియా రెండోసారి ఈ సదస్సుకు ఆతిథ్యం ఇస్తోంది.సురక్షితమైన, భద్రమైన, సుస్థిరమైన, మేధో ఆధారిత రవాణా దిశగా వేగంగా ముందుకు సాగాలనే ఇతివృత్తంతో సదస్సు జరగనుంది. భారత్‌తోపాటు ఆసియా--పసిఫిక్ ప్రాంతానికి చెందిన పరిశ్రమల ప్రముఖులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు, విద్యావేత్తలు, అంకుర సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారు.
వెయ్యి మందికి పైగా ప్రతినిధులు, 500 మందికి పైగా మొబిలిటీ రంగ నిపుణులు హాజరవుతారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. రెండు రోజుల సదస్సులో 150కి పైగా సాంకేతిక ప్రజెంటేషన్లు, 80కి పైగా ప్రదర్శనదారుల భాగస్వామ్యంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయనున్నారు. వాహన తయారీ సంస్థలు, విడిభాగాల ఉత్పత్తిదారులు, సాంకేతిక కంపెనీలు, పరిశోధన సంస్థలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ--నియంత్రణ విభాగాల ప్రతినిధులు ఇందులో భాగస్వాములు కానున్నారు.విద్యుత్ వాహనాలు, సాఫ్ట్‌వేర్, కృత్రిమ




మేధస్సు, అనుసంధాన సాంకేతికత, ఆటోమేషన్, పర్యావరణ సుస్థిరత, మారుతున్న భద్రతా అవసరాలపై చర్చలు జరగనున్నాయి. ఈ పరిణామాలను సురక్షితమైన, సమర్థమైన రవాణా పరిష్కారాలుగా మార్చడంలో ఇంజినీరింగ్ ఆవిష్కరణల పాత్రను నిపుణులు పరిశీలించనున్నారు.
1981లో 'ఇంటర్నేషనల్ పసిఫిక్ కాన్ఫరెన్స్'గా ప్రారంభమైన ఈ వేదిక ప్రస్తుతం ఆసియా--పసిఫిక్ ప్రాంతంలోని 11 దేశాల ఆటోమోటివ్ ఇంజినీరింగ్ సమాజాల సహకార వేదికగా ఎదిగింది. సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, వ్యాపార సంబంధాల విస్తరణ, అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడానికి ఈ సదస్సు తోడ్పడనుంది.

# పేద విద్యార్థికి అండగా నిలిచిన మానవతా మూర్తి - ఎమ్మెల్యే వేముల వీరేశం

**లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించి విద్యార్థి భవిష్యత్తుకు భరోసా నిచ్చిన నిజమైన నాయకుడు అంటే ప్రజల కష్టాల్లో అండగా నిలిచేవాడేనని నిరూపించారు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**ట్రైనెట్ న్యూస్, అక్టోబరు22/యాదాద్రి భువనగిరి:**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కుంకుడుపాముల గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి వరకాల సాయి సిద్ధార్థ గండిమైసమ్మ హితం కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతూ ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్నాడని తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే స్పందించారు.విద్యార్థిని స్వయంగా తన నివాసానికి పిలిపించి, ఆప్యాయంగా పలకరించి, చదువుకు ఎలాంటి ఆటంకం రావొద్దంటూ రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు)ఆర్థిక సహాయాన్ని తన చేతుల మీదుగా అందజేశారు."బాగా చదువుకో బిడ్డా, ఉన్నత శిఖరాలకు ఎదగాలి, నీ భవిష్యత్తుకు నేను అండగా ఉంటా, ఏ అవసరం వచ్చినా నేరుగా నా దగ్గరకు రా"అంటూ విద్యార్థికి ధైర్యాన్ని, భరోసాను ఇచ్చారు.ఎమ్మెల్యే ఈ మహోన్నత సహాయానికి విద్యార్థి సాయి సిద్ధార్థ, అతని



కుటుంబ సభ్యులు కన్నీళ్లతో కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సహాయంతో తన చదువు పూర్తవుతుందని ఆనందం వ్యక్తం చేశారు.ఒక విద్యార్థి జీవితంలో వెలుగులు నింపిన ఎమ్మెల్యే వేముల వీరేశంని నియోజకవర్గ ప్రజలు, యువత అభినందిస్తున్నారు. విద్యకు ప్రాధాన్యం ఇచ్చే వారి మంచి మనసుకు ఇది నిదర్శనం అంటూ కొనియాడుతున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నాతి పరశురాములు గౌడ్, మండల నాయకులు గడ్డం శ్రీనివాసులు, మెట్టగడుపుల రవి, గడ్డం కిషోర్, వరకాల అజయ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# జేపల్లి క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు ప్రదానం...

## - వెల్జాల వెంకటేష్, గొడ్డేటి శేఖర్, కొర్రావత్ కవిత పవన్ నాయక్ ఆధ్వర్యంలో టోర్నమెంట్..





**ట్రైనెట్ న్యూస్, నాగర్ కర్నూలు అక్టోబర్ 22 :**
దసరా పండుగను పురస్కరించుకుని చారకొండ మండల పరిధిలోని జేపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్ కు మాజీ వార్డు సభ్యులు వెల్జాల వెంకటేష్, దొడ్లపల్లి గోడేట్టి శేఖర్, జేపల్లి గ్రామ పంచాయతీ ఫార్మర్ అడ్వైజర్ కమిటీ సభ్యురాలు కొర్రావత్ కవిత పవన్ నాయక్ ఆధ్వర్యంలో రెండు రోజుల పా టు నిర్వహించిన క్రికెట్ టోర్న మెంట్ ఉత్సాహభరితంగా సాగింది. ఫైనల్ మ్యాచ్ లో ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో నెమలిగుట్ట తాండ అత్యు త్తమ ప్రతిభ కనబరిచిన జట్టు విజేతగా అవతరించింది. రన్నరప్ గా దొడ్లపల్లి జట్టు నిలిచింది. విజేత జట్టుకు మొదట బహుమతికి రూ.8వెలు జేపల్లి సీనియర్ మాజీ వార్డు సభ్యులు వెల్జాల వెంకటేష్ ఆర్థిక సహాయం చేయగా, రెండవ బహు మతికి 4వేలు దొడ్లపల్లి గొడ్డేటి శేఖర్ ఆర్థిక సహాయం చేశారు. అదేవిధంగా జేపల్లి గ్రామ పంచాయతీ ఫార్మర్ అడ్వై జర్ కమిటీ సభ్యురాలు కొర్రావత్ కవిత పవన్ నాయక్ విజేతల జట్టుకు ట్రోఫీల కు ఆర్థికంగా చేయూత అందించారు. పోటీలు ముగిసిన అనంతరం ఏర్పాటు చేసిన ముగింపు సభలో కొర్రావత్ కవిత పవన్ నాయక్, గ్రామ సర్పంచ్ అమీనా అశోక్ రాథోడ్, వెల్జాల వెంకటేష్, దొడ్లప ల్లి శేఖర్, పలువురు ముఖ్య అతిథులు గా పాల్గొని విజేతలకు, రన్నరప్ జట్లకు నగదు బహుమతి, ట్రోఫీలను ప్రదానం చేశారు. పండుగ వేళల్లో ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయని పెంపొందించారు. క్రీడలు శారీ రక దృఢత్వానికే కాకుండా, మానసిక ఉల్లాసానికి, క్రీడాకారుల మధ్య ఐక్యతకు ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. గె లు పోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తిని చాటాలని యువతకు పి లుపునిచ్చారు. ఈ సందర్భంగా టోర్న మెంట్ కు ఆర్థిక సహాయం అందించి, టోర్నమెంట్ నిర్వహించిన వెల్జాల వెంక టేష్, గొడ్డేటి శేఖర్, కొర్రావత్ కవిత పవన్ నాయక్ లను గ్రామ యువత, క్రీడకారులు, పలువురు ప్రముఖుల చేతుల మీదుగా వారిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జేపల్లి గ్రామ పంచా యతీ యువత, క్రీడాభిమానులు, గ్రామ స్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకా రులను అభినందించారు.

# సమ్మెపై నిషేధాన్ని పొడిగించిన ప్రభుత్వం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**
ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ వాటర్ వర్క్?లో ఉద్యోగుల సమ్మెపై విధించిన నిషేధాన్ని మరోసారి పొడిగించింది. మరో ఆరు నెలల పాటు సమ్మెపై నిషేధాన్ని విధించింది. గురువారం ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జీవో నంబర్ 955ను ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ జారీ చేశారు.ఈ ఆదేశాలను అమలు చేయాలని హైదరాబాద్ వాటర్ బోర్డు ఎండీకి స్పష్టం చేశారు. అక్టోబర్ 21వ తేదీ నుంచి ఈ సమ్మెపై నిషేధం అమల్లోకి వచ్చిందని ఆ జీవోలో స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుందని వివరించారు. నీటి సరఫరా, పంపిణీ సేవల్లో సమ్మెలకు అనుమతి లేదని జారీ చేసిన జీవోలో వివరించారు.

# పీఎం--దక్ష్ ద్వారా 1.87 లక్షల మందికి నైపుణ్య శిక్షణ

## 96,162 మందికి ఉపాధి.. పీఎంకేవీవైలో పథకం విలీనం

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**
సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి దక్షతా ఔర్ కుశలతా సంపన్న హిత్‌గ్రాహి (పీఎం--దక్ష్) పథకం కింద 2020--21 నుంచి 2023--24 వరకు 1,87,305 మంది శిక్షణ పొందగా, 96,162 మందికి ఉపాధి లభించింది. ఈ మేరకు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ పథకం వివరాలను వెల్లడించింది.
ఎస్సీ, ఓబీసీ, ఆర్థికంగా బలహీన వర్గాలు, డీనోటిఫైడ్ తెగలు, పారిశుద్ధ్య కార్మికులు, వ్యర్థాలను సేకరించేవారికి స్వయం ఉపాధి, వేతన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు 2020--21లో ఈ కేంద్ర రంగ పథకాన్ని ప్రారంభించారు. జాతీయ షెడ్యూల్డ్ కులాల ఆర్థిక, అభివృద్ధి సంస్థ, జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థిక, అభివృద్ధి సంస్థ, జాతీయ పారిశుద్ధ్య కార్మికుల ఆర్థిక, అభివృద్ధి సంస్థల ద్వారా అమలు చేశారు.

**70 శాతం మందికి ఉపాధి కల్పించాలనే నిబంధన**
శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థుల్లో కనీసం 70 శాతం మందికి వేతన ఉపాధి లేదా స్వయం ఉపాధి కల్పించడం శిక్షణ సంస్థలకు తప్పనిసరి చేశారు. ఈ నిబంధనను పాటించని సంస్థలకు శిక్షణ వ్యయంలో చివరి విడతగా చెల్లించాల్సిన 30 శాతం మొత్తాన్ని నిలిపివేస్తారు. ఉపాధి అవకాశాల కోసం సంబంధిత పరిశ్రమలతోసంస్థలుఅనుసంధానంకొనసాగించాల్సి ఉంటుంది. అర్హులైన యువత స్వయం ఉపాధి ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకునేందుకు మూడు కార్పొరేషన్లు రుణ సదుపాయం, మార్గదర్శక సహాయం అందిస్తున్నాయి.
పీఎం--దక్ష్‌కు 2020--21 నుంచి 2023--24 వరకు రూ.276.47 కోట్లు కేటాయించగా, ఇప్పటివరకు వాస్తవ వ్యయం రూ.309.5 కోట్లుగా నమోదైనట్లు శాఖ పేర్కొంది.
పథకంపై నిర్వహించిన మూల్యాంకన అధ్యయనంలో 90 శాతానికి పైగా లబ్ధిదారులు శిక్షణ తమ వృత్తి లక్ష్యాలకు, స్థానిక ఉపాధి అవసరాలకు అనుగుణంగా ఉందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, అణగారిన వర్గాల్లో ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం, సామాజిక గుర్తింపు పెరిగినట్లు అధ్యయనం వెల్లడించింది. అధికశాతం లబ్ధిదారులు నేర్చుకున్న నైపుణ్యాలను కొనసాగిస్తూ, దీర్ఘకాలిక ఆదాయ వృద్ధిపై ఆశాభావంతో ఉన్నట్లు పేర్కొంది.
పీఎం--దక్ష్‌లో అందించే శిక్షణకు సంబంధించిన ఉద్యోగ పాత్రలు ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై) పరిధిలోనూ ఉండటంతో పునరావృతాన్ని నివారించేందుకు 2024--25 నుంచి పీఎం--దక్ష్‌ను పీఎంకేవీవైలో విలీనం చేసినట్లు కేంద్రం వివరించింది.

# భోపాల్‌లో రేపు మత్స్య పెట్టుబడిదారులు, ఎగుమతిదారుల సదస్సు

## పెట్టుబడులు, ప్రాసెసింగ్, ఎగుమతి అవకాశాలపై దృష్టి.. వెయ్యి మందికిపైగా చేపల పెంపకందారుల భాగస్వామ్యం

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**
అంతర్గత జలాల్లో మత్స్య రంగానికి పెట్టుబడులు ఆకర్షించడం, విలువ ఆధారిత ఉత్పత్తులు, ఎగుమతి అవకాశాలను విస్తరించడం లక్ష్యంగా భోపాల్‌లో శుక్రవారం మత్స్య పెట్టుబడిదారులు, ఎగుమతిదారుల సదస్సు--2026 నిర్వహించనున్నారు. కేంద్ర మత్స్యశాఖ, మధ్యప్రదేశ్ ప్రభుత్వ మత్స్యశాఖ సంయుక్తంగా ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నాయి.
చేపల ఉత్పత్తితోపాటు ప్రాసెసింగ్, శీతల సరఫరా వ్యవస్థలు, రవాణా, మార్కెటింగ్‌ను అనుసంధానిస్తూ సమగ్ర విలువ గొలుసును అభివృద్ధి చేయడంపై సదస్సు దృష్టి సారించనుంది. మత్స్యకారులు, చేపల పెంపకందారులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు, ఆదాయం కల్పించే అంశాలపై చర్చించనున్నారు.
మధ్యప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి వెయ్యి మందికిపైగా చేపల పెంపకందారులతోపాటు పెట్టుబడిదారులు, ఎగుమతిదారులు, మత్స్య సహకార సంఘాలు, చేపల పెంపకందారుల ఉత్పత్తిదారుల సంస్థలు, పారిశ్రామికవేత్తలు, స్టార్టప్‌లు పాల్గొననున్నారు. ప్రాసెసింగ్ సంస్థలు, ఆర్థిక సంస్థలు, పరిశోధనా సంస్థల ప్రతినిధులు కూడా హాజరుకానున్నారు. వ్యాపార అభివృద్ధి, రుణ సదుపాయాలు, మార్కెట్ అనుసంధానం, పరస్పర సహకార అవకాశాలపై చర్చలు జరగనున్నాయి.

**పెట్టుబడులు, ఎగుమతుల మార్గదర్శకాల విడుదల**
సదస్సులో 'మధ్యప్రదేశ్ మత్స్య పెట్టుబడులు, ఎగుమతుల మార్గదర్శకాలు--2026'ను విడుదల చేయనున్నారు. మధ్యప్రదేశ్‌ను కేంద్రం ఇప్పటికే జలాశయ మత్స్య క్లస్టర్‌గా గుర్తించింది. చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు, మేత, జలాశయాలు, కేజ్ కల్చర్, జలచరాల ఆరోగ్యం, ప్రాసెసింగ్, శీతల సరఫరా మౌలిక వసతులు, మార్కెట్ అభివృద్ధిలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు ఈ మార్గదర్శకాలు దోహదపడనున్నాయి.
అంతర్గత రాష్ట్రాల మత్స్య ఎగుమతి సామర్థ్యానికి సంబంధించిన ప్రామాణిక నిర్వహణ విధానాలను కూడా విడుదల చేయనున్నారు. సమీకృత కేజ్ కల్చర్ యూనిట్లను వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. మధ్యప్రదేశ్‌లో జలాశయాలు, అమృత్ సరోవర్ల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పరిపాలనా అనుమతిని కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అందజేయనున్నారు.

**దేశ మత్స్య ఉత్పత్తిలో అంతర్గత జలాలదే ప్రధాన వాటా**
దేశంలో 2024--25లో మొత్తం చేపల ఉత్పత్తి 197.75 లక్షల టన్నులకు చేరగా, అందులో అంతర్గత జలాల నుంచి 151.60 లక్షల టన్నులు నమోదైంది. ఇది మొత్తం ఉత్పత్తిలో దాదాపు మూడొంతులకుపైగా ఉంది. 2025--26లో భారత సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతుల విలువ రూ.73,890 కోట్లుగా నమోదైంది.
దాదాపు 4.50 లక్షల హెక్టార్ల జలవిస్తీర్ణం ఉన్న మధ్యప్రదేశ్‌లో మత్స్య రంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలున్నాయి. రాష్ట్రంతోపాటు ఇతర అంతర్గత రాష్ట్రాల ఉత్పత్తిని పెట్టుబడులు, ప్రాసెసింగ్, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానించేందుకు ఈ సదస్సు వేదిక కానుంది.
మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్, కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్, కేంద్ర సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్.పి. సింగ్ బఘేల్, రాష్ట్ర మత్స్యకారుల సంక్షేమం, మత్స్య అభివృద్ధి శాఖ మంత్రి నారాయణ్ సింగ్ పవార్ ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

# ఇండియా పోస్ట్ చరిత్రాత్మక రికార్డు

## వరుసగా రెండు త్రైమాసికాల్లో 4 వేల కోట్లకు పైగా ఆదాయం

**-అర్ధవార్షిక ఆదాయం ?8,212.7 కోట్లు.. పార్సిల్ విభాగంలో 71 శాతం వృద్ధి**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22**
: భారత తపాలా శాఖ చరిత్రాత్మక మైలురాయిని అధిగమించింది. తొలిసారిగా వరుసగా రెండు త్రైమాసికాల్లో ?4 వేల కోట్లకు పైగా ఆదాయాన్ని నమోదు చేసింది. 2026--27 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ?8,212.7 కోట్ల ఆదాయం సాధించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో నమోదైన ?6,636 కోట్లతో పోలిస్తే 24 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు శాఖ వెల్లడించింది.
కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య ఎం. సింధియా అధ్యక్షతన గురువారం న్యూఢిల్లీలో తపాలా శాఖ రెండో త్రైమాసిక సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, తపాలా శాఖ కార్యదర్శి సుబ్రత్ దాస్, పోస్టల్ సర్వీసెస్ బోర్డు సభ్యులు, వివిధ పోస్టల్ సర్కిళ్ల చీఫ్ పోస్ట్‌మాస్టర్స్ జనరల్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
జూలై--సెప్టెంబర్ రెండో త్రైమాసికంలో శాఖ ?4,201.5 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 25 శాతం, ప్రస్తుత ఏడాది తొలి త్రైమాసికంతో పోలిస్తే 5 శాతం వృద్ధి సాధించింది.

**పార్సిల్ సేవల్లో భారీ వృద్ధి**
గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే పార్సిల్ విభాగం 71 శాతం వృద్ధిని నమోదు చేసింది. రెండో




త్రైమాసికంలో ఈ విభాగం ద్వారా ?318.9 కోట్ల ఆదాయం లభించింది. కేరళ, ఈశాన్య, ఉత్తరప్రదేశ్, బిహార్ సర్కిళ్లు తమ త్రైమాసిక లక్ష్యాలను అధిగమించాయి. తపాలా జీవిత బీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా విభాగాలు 44 శాతం, మెయిల్స్ 36 శాతం, పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంక్ 18 శాతం, అంతర్జాతీయ సంబంధాలు--గ్లోబల్ బిజినెస్ విభాగం 38 శాతం వృద్ధి సాధించాయి.
పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంక్ ద్వారా ?1,987 కోట్ల ఆదాయం సమకూరింది. మెయిల్స్ ఆదాయం తొలి త్రైమాసికంతో పోలిస్తే 26 శాతం పెరగగా, 12 పోస్టల్ సర్కిళ్లు రెండో త్రైమాసిక లక్ష్యాలను చేరుకున్నాయి లేదా అధిగమించాయి.

**ఆంధ్రప్రదేశ్, బిహార్ సర్కిళ్లకు గుర్తింపు**
రెండో త్రైమాసిక లక్ష్యాల సాధనలో బిహార్ 97.15 శాతంతో ముందంజలో నిలిచింది. పశ్చిమ బెంగాల్ 97.07 శాతం, ఈశాన్య సర్కిల్ 94.79 శాతం సాధించాయి. తొలి అర్ధవార్షిక లక్ష్యాల సాధనలో పశ్చిమ బెంగాల్ 95.72 శాతం, బిహార్ 95.12 శాతం, ఆంధ్రప్రదేశ్ 94.63 శాతంతో నిలిచాయి. తొలి త్రైమాసిక పనితీరుకు ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్‌ను, రెండో త్రైమాసిక పనితీరుకు బిహార్ సర్కిల్‌ను పురస్కారాలతో సత్కరించారు.

**వినియోగదారుల సేవలకు ప్రాధాన్యం**
రికార్డు ఆదాయం సాధించిన అధికారులు, ఉద్యోగులను మంత్రి సింధియా అభినందించారు. కొత్త వినియోగదారులను ఆకర్షించడం, నాణ్యమైన సేవలు అందించడం, ఇప్పటికే ఉన్న వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ద్వారా వృద్ధిని కొనసాగించాలని సూచించారు. వ్యాపార విస్తరణ, ఆవిష్కరణలు, సేవల డిజిటలీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వర్తించే విధానాలు, అనుమతులకు లోబడి భారీ వినియోగదారులకు అనువైన ధరలను పరిశీలించాలని సూచించారు.
పార్సిల్ డెలివరీలో జాప్యాన్ని తగ్గించేందుకు ప్రామాణిక విధానాలు, రియల్‌టైమ్ పర్యవేక్షణ అవసరమని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఉద్యోగుల సాధికారత, జవాబుదారీతనం, మెరుగైన సేవల ద్వారా తపాలా శాఖకు ఉన్న వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు.
పండుగలు, పార్సిళ్ల రద్దీ సమయంలోనూ వృద్ధిని కొనసాగించాలని మంత్రులు ఆదేశించారు. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, అంతర్జాతీయ వ్యాపారం, సూక్ష్మ--చిన్న--మధ్యతరహా పరిశ్రమలు, ఒక జిల్లా--ఒక ఉత్పత్తి, పర్యాటకం, ఆర్థిక సమ్మిళితం, బీమా, గ్రామీణ రవాణా సేవలపై దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పౌర సేవలను విస్తరించడంతోపాటు వ్యయ నియంత్రణ పాటించాలని స్పష్టం చేశారు.

# పద్మశాలి మీడియా మిత్రులకు ఘన సన్మానం-రాజకీయాలకతీతంగా ఐక్యతే లక్ష్యం

**సిరిసిల్ల, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**
పద్మశాలి సమాజ అభ్యున్నతికి, ఐక్యతకు మీడియా మిత్రుల సేవలు ఎంతో విలువైనవని పట్టణ పద్మశాలి సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం సిరిసిల్లలోని సంఘం కార్యాలయంలో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన పత్రికా, మీడియా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, రాజకీయాలకతీతంగా పద్మశాలీలందరినీ ఒకతాటిపైకి తీసుకురావడమే తమ లక్ష్యమని తెలిపారు. పద్మశాలీలకు రాజ్యాధికారం సాధించే దిశగా సమష్టిగా కృషి



చేయాలని పిలుపునిచ్చారు. జర్నలిజం రంగంలో తమదైన ముద్ర వేస్తూ, సమాజ గొంతుకగా నిలుస్తున్న మీడియా మిత్రులను గౌరవించుకోవడం గర్వకారణమన్నారు.కలం ద్వారా సమాజానికి సేవ చేస్తూ, కథనాల ద్వారా ప్రజలకు దిశానిర్దేశం చేస్తున్న జర్నలిస్టుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పద్మశాలి ఐక్యతే తమ బలమని, మీడియా మిత్రులను గౌరవించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. సమాజ అభ్యున్నతే లక్ష్యంగా అందరూ కలిసి ముందుకు సాగాలని కోరారు.కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గుంటుక పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి మాదాస్ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి జిందం రవీందర్, కోశాధికారి దాసరి వెంకటేష్, కార్యవర్గ సభ్యులు గాజుల సదానందం, కుందేన సాయి శరత్, తాటిపాముల సత్యనారాయణ, దూడం సురేష్, మహేశుని అనిల్‌తో పాటు గజ్జెల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



త్రినెట్ న్యూస్, అక్టోబర్ 22:

నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మిక చింతనకు ప్రతీకలని, దుర్గామాత ఆశీస్సులతో జగిత్యాల ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఆడువాలా జ్యోతి మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐకమత్యం, సోదరభావాన్ని చాటుతాయని అన్నారు. జగిత్యాల ప్రజల మధ్య ఎలాంటి విభేదాలు, గొడవలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని, ప్రతి కుటుంబంలో ప్రశాంతత, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

అమ్మవారి కృపతో రైతులు, కార్మికులు, వ్యాపారులు, మహిళలు, యువత, విద్యార్థులు అందరూ అభివృద్ధి సాధించాలని, జగిత్యాల పట్టణం అన్ని రంగాల్లో ముందుకు సాగాలని కోరుకున్నారు. దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ మంచి ఆలోచనలతో, పరస్పర గౌరవంతో సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని సూచించారు.

దుర్గామాత ఆశీస్సులు జగిత్యాల ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంటా ఆనందం, ప్రతి కుటుంబంలో సంతోషం, పట్టణమంతా శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని కోరుకుంటూ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# రాయికల్ చండిపరిహార్ దుర్గమమత ను పెద్ద చెరువులో నిమజ్జనంపూర్తి



రాయికల్ త్రినెట్ న్యూస్, అక్టోబర్ 22:

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో కేశవ నగర్ గుడి కోటలో చండీ పరిహార్ ఏర్పాటుచేసిన దుర్గమ్మను నిమజ్జనం చేశారు ఎంతో భక్తిశ్రద్ధలతో కఠిన నియమాలను పాటిస్తూ భవాని మాల వేసుకుని నిష్టంగా ఉండి గుడికోట నుండి అమ్మవారిని గుడేటికాపువాడ నుండి ఊరేగింపుతో అంగడి



బజార్ పాత బస్టాండ్ లో భక్తులు డిజె సౌండ్ లతో నుత్యాలు చేస్తూ ఆనందంగా ఆడుతూ పాడుతూ భక్తిశ్రద్ధలతో చెరువులో పూజా కార్యక్రమం చేసి నిమజ్జనం చేశారు

# తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హౌస్ అరెస్ట్: పోలీసుల తీరుపై తీవ్ర నిరసన



త్రినెట్ న్యూస్, అక్టోబర్ 22:

**అనంతపురం / తిమ్మాంపల్లి:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేషన్ల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొనసాగుతోంది. సింగనమల నియోజకవర్గం యల్లనూరులో వైయస్సార్‌సీపీ అభ్యర్థుల నామినేషన్ల పర్వంలో భారీ ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి నామినేషన్లను అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ, వైయస్సార్‌సీపీ నేతలతో కలిసి వెళ్లిన తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు ఈరోజు తిమ్మాంపల్లిలోని ఆయన నివాసంలో గృహనిర్బంధం (హౌస్ అరెస్ట్) చేశారు.

?నామినేషన్ కేంద్రం వద్ద రోడీజానికి పాల్పడుతున్న జేసీ ప్రభాకర్ రెడ్డిని వదిలేసి, ప్రశ్నించిన తనను నిర్బంధించడం ఏంటని కేతిరెడ్డి పెద్దారెడ్డి పోలీసులను నిలదీశారు. అధికార పార్టీ నేతల అరాచకాలను అరికట్టాల్సింది పోయి, ప్రతిపక్ష నేతలను అణచివేసేలా పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని వైయస్సార్‌సీపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

# చిత్తూరు జిల్లాలో వైయస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థులపై దాడి: నామినేషన్ పత్రాల చించివేత

త్రినెట్ న్యూస్, అక్టోబర్ 22:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేషన్ల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొనసాగుతోంది. చిత్తూరు జిల్లా, జీడీ నెల్లూరు ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) శ్రేణులు వైయస్సార్‌సీపీకి చెందిన ఎంపీటీసీ అభ్యర్థులపై భౌతిక దాడికి పాల్పడినట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి.

?స్థానిక నేతల సమాచారం ప్రకారం, పొరుగున ఉన్న తమిళనాడు నుండి ప్రత్యేకంగా మనుషులను రప్పించి, పోలీసుల సమక్షంలోనే టీడీపీ నాయకులు అభ్యర్థుల నామినేషన్ పత్రాలను బలవంతంగా లాక్కొని చింపివేశారు. అభ్యర్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని వైయస్సార్‌సీపీ నేతలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా జరగాల్సిన ఎన్నికల ప్రక్రియలో ఇలాంటి



అరాచకాలు, హింసాకాండ జరగడం అత్యంత దారుణమని, అధికార పార్టీ అణచివేత ధోరణికి ఇదే నిదర్శనమని వారు మండిపడుతున్నారు.

# పవన్ కల్యాణ్ రాజీనామా ప్రచారంపై జనసేన తీవ్ర ఆగ్రహం: సైబర్ పోలీసులకు అధికారిక ఫిర్యాదు



త్రినెట్ న్యూస్, అక్టోబర్ 22:

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారంపై జనసేన పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన పదవికి త్వరలోనే రాజీనామా చేయబోతున్నారంటూ, త్వరలోనే ఒక కీలక వార్త రానుందంటూ కొందరు పనిగట్టుకుని సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని జనసేన శ్రేణులు మండిపడ్డాయి. ఈ అబద్ధపు మరియు నిరాధార వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పార్టీ స్పష్టం చేసింది. ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఇలాంటి నకిలీ వార్తలను సృష్టిస్తూ, సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జనసేన నేతలు సైబర్ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ తప్పుడు సమాచారాన్ని వైరల్ చేస్తున్న మూలాలను, వ్యక్తులను గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారు. పవన్ కల్యాణ్ ఛానల్ పెడుతున్నారంటూ వస్తున్న నిరాధార వార్తలు కూడా పూర్తిగా అవాస్తవమని పార్టీ వర్గాలు స్పష్టం చేశాయి.

# జగిత్యాలజిల్లాలో ఇసుక, మట్టి గ్రనేట్స్ అక్రమ రావాణ అరికట్టలని మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి జీవన్ రెడ్డి..

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి. గనుల శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి కిపంపిన వినతిపత్రంలో కోరారు**

త్రినెట్ న్యూస్, అక్టోబర్ 22:

జగిత్యాల జిల్లా కేంద్రంగా ఇసుక, మట్టి గ్రనేట్స్ అక్రమ రావాణ అరికట్టలని మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పంపిన వినతిపత్రంలో ఆరోపించారు

జగిత్యాల జిల్లాలో గోదావరి,వాగులు, కేనాల్సు, వరద కాలువల ద్వారా అక్రమార్కులు అధికారపార్టీ ప్రజాప్రతినిధులు చెప్పు చేతుల్లో ఉన్న అధికారులఅనుమతితో వారి వాటవారికి రావడంతో ఇష్టం వచ్చినట్టు ఇసుక అక్రమ రవాణ జరుగుతుందని జీవన్ రెడ్డి అన్నారు

స్థానికంగా ఉండే ఎమ్మార్వో స్థాయి అధికారులు వారి స్థాయికి మించి అనుమతి ఇవ్వడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయే పరిస్థితి ఏర్పడిందిఇక ఇందిరమ్మ ఇండ్లకు కూడా విచ్చలవిడిగాఅనుమతులులేకుండా అక్రమార్కులు ఇష్టం వచ్చినట్టు ఇందిరమ్మ ఇండ్ల పేరు చెప్పి బయట విచ్చలవిడిగా అమ్ముకుంటున్నారు ఈ విషయమై అధికారులను ప్రశ్నించగా మీరు మాకెందుకు చెప్తారు మాకు అన్ని తెలుసునని అనుకుంటూ వారి వాటాలు వారికి రావడంతో వారి సంతోషానికి అవధులు లేవు ఇక జగిత్యాలలో శాండ్ బజార్ ఏర్పాటు చేశారు దానికి 5000మెట్రిక్ టన్నుల ఇసుకను అమ్మాలని టార్గెట్ పెట్టగా నెలకు 400 మెట్రిక్ టన్నుల 100 ట్రాక్టర్ ద్వారా అమ్ముడు జరుగుతుంది అంటే ఒక టన్నుకు1350 ఉండగా జీఎస్టీతో కలుపుకొని నాలుగు టన్నులకు 6000



రూపాయలు అవుతుంది

అదే జగిత్యాలకు వివిధ ప్రాంతాల ద్వారా అక్రమార్కులు 4000 రూపాయలకే ఇసుకను తరలిస్తున్నారు

ఇక మట్టి, గ్రైనేట్ తవ్వకాలు విపరీతంగా జరుగుతున్నాయి గుట్టలు అనుకోకుండా పచ్చదనాన్ని హరించి వేస్తూ చెట్లను బతకనివ్వకుండా కొట్టి వేస్తూ పర్యావరణానికి హాని తలపెడుతున్నారు అని తీవ్రంగా జీవన్ రెడ్డి విమర్శించారు అధికారులు అధికార పార్టీ నాయకులు వీరిద్దరి కలయికలతో స్థానిక నాయకులకు చెప్పడంతో ఇసుక , మట్టి ఇష్టం వచ్చిన రీతిలో దళారులు అమ్ముతున్నారు

ఈ విషయం పై గనుల శాఖ మాత్యులు ఇసుక అక్రమ రవణను అరికట్టుడుకు పటిష్టమైన చర్య తీసుకుంటున్నట్టు పేర్కొన్నప్పటికీ జగిత్యాల జిల్లాను పరిగణలోకి తీసుకోకుంటే మాత్రం ఘనుల శాఖ జగిత్యాల్ కేంద్రంగా ఇసుక అక్రమాలు నిర్వహింపజేయుటకు స్థానికంగా జగిత్యాల్ కేంద్రంగా షాశీడ్ బజార్ ఇసుక పొందే ప్రయత్నం చేయకుండా గోదావరి నది నుండి జగిత్యాలకు కేంద్రం అనుమతి లేకుండా ట్రాక్టర్ అండ్ హోమ్ డెలివరీ కేవలం 4000



**బోర్ణ పెల్లి గోదావరి నుండి అక్రమంగా ఇసుక తరలించేశీదుకు సిద్ధంగా ఉన్న టిప్పర్**

రూపాయలకే విక్రాస్తున్నారు మట్టి అందుబాటు ఉన్నప్పటికీ వాటి వరద కాలువ మట్టిది వినియోగించుకునే ప్రభుత్వం పరిసర గ్రామాల ప్రజలు మట్టి అవసరాలు తీసుకొందుకు ఎస్ఆర్ఎస్పి వర్ధకాలువ మట్టిని ఇతర ప్రభుత్వ ప్రజలకు అందుబాటుకు వచ్చి అవకాశం ఉంది కావున గౌనుల శాఖ మంత్రి ఇతిక మరియు మట్టి అక్రమ రవాణా అరికట్టుటకు ఆలోచిస్తున్నట్లు చర్య లు చేపట్టలని పరిసరాలు టెండర్స్ ద్వారా గాని వారి పరిమితి అక్రమ రవాణా అరికట్టుటకు ఇష్టమైన చర్యలు చేపట్టినట్టు తో పాటు ఎస్ఆర్ఎస్పి లో మట్టిని వినియోగించుకునే విధంగా అధికారికంగా ప్రకటించాలాని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు

# దసరా సెలవు వేళ తీవ్ర విషాదం: శ్రీకాకుళంలో సముద్రంలో మునిగి నలుగురు యువతీయువకుల దుర్మరణం

త్రినెట్ న్యూస్, అక్టోబర్ 22:

శ్రీకాకుళం:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లాలో దసరాసెలవులవేళతీవ్ర విషాదం చోటుచేసుకుంది. శ్రీకాకుళం రూరల్ మండలం పీజీపేట సముద్ర తీరంలో జరిగిన ఘోర ప్రమాదంలో నలుగురు యువతీయువకులు ప్రాణాలు కోల్పోయారు.

దసరా పండుగ సెలవుల సందర్భంగా సరదాగా విహారయాత్రకు వెళ్లిన కొండల మాధవి (19), గొల్లపల్లి పావని (19), మర్రి మహి (18) సముద్రపు అలల తాకిడికి ప్రమాదవశాత్తు సముద్రంలో మునిగిపోయారు. వారిని రక్షించేందుకు బిడ్డిక విక్రమ్ (25) సాహసించి



సముద్రంలోకి దూకాడు. విక్రమ్ తీవ్రంగా ప్రయత్నించి మహి, పావనిలను ఒడ్డుకు తీసుకువచ్చినప్పటికీ, అప్పటికే వారు మృతి చెందారు.మరో యువతి మాధవిని రక్షించే ఉద్దేశంతో విక్రమ్ మళ్లీ ఉధృతంగా ప్రవహిస్తున్న సముద్రంలోకి వెళ్లగా, అతడు కూడా నీట మునిగి ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషాద ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర రోదనలు మిగిలాయి, అలాగే స్థానిక ప్రాంతంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి. సెలవు రోజుల్లో సముద్ర తీర ప్రాంతాలకు వెళ్లే యువత తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# జగిత్యాలలో 25ఎకరాల్లో నిర్మాణం,25న మంత్రులు పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా శంకుస్థాపన

త్రినెట్ న్యూస్, అక్టోబర్ 22:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ భాగంగా జగిత్యాల నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను తాటిపల్లి-- మొరపల్లి శివారులోని 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్నారు.

ఈ నెల 25వ తేదీ ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో, జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ మండల, స్థానిక నాయకులతో కలిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని, శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించే సభా ప్రాంగణాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తోందన్నారు. జగిత్యాల నియోజకవర్గానికి ప్రతిష్టాత్మకమైన ఈ పాఠశాల మంజూరు కావడం సంతోషకరమని, 25 ఎకరాల్లో అత్యాధునిక వసతులతో పాఠశాల ఏర్పాటుతో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతంగా



నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

జగిత్యాల జిల్లా నియోజకవర్గ విద్యార్థుల భవిష్యత్తుకు ఈ యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఒక గొప్ప వరంగా నిలుస్తుందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గజంగి నందయ్య,ఏఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి పాక్స్ ఖుచైర్మెన్ కొలుగూరి దామోదర్ రావు టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ మాజీ జడ్పీటీసీ పెండెం రాములు,సర్పంచులు కట్ట రాజేందర్ గంగారెడ్డి ఆనంద్ రెడ్డి, తాసిల్దార్ హకీం,మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం,మాజీ ఏఎంసీ చైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి,సీనియర్ నాయకులు సమీండ్ల శ్రీనివాస్ ,ఏఎంసీ వైస్ చైర్మన్ అబ్బూరి మల్లేశం,అసెంబ్లీ యూత్ అధ్యక్షులు





భూమా రెడ్డి,కౌన్సిలర్ లు తిరుమలయ్య ,కమల్,ఏఎంసీ డైరెక్టర్ గడ్డం గంగారెడ్డి,పాక్స్ డైరెక్టర్ నీరటి గంగారెడ్డి , శ్రీనివాస్ ,నలువలసురేష్ తిరుపతి, దాసరి సతీష్, నరేష్,మాజీసర్పంచ్ గంగారం ,సదానందం,టిల్లు, ప్రవీణ్ రావు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి హౌస్ అరెస్ట్: పోలీసుల వైఖరిపై తీవ్ర నిరసన

త్రినెట్ న్యూస్, అక్టోబర్ 22:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేషన్ల పర్వం సందర్భంగాఉద్రిక్తపరిస్థితుల కొనసాగుతున్నాయి. ధర్మవరం ప్రాంతంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డిని పోలీసులు గృహనిర్బంధం (హౌస్ అరెస్ట్) చేశారు. వైయస్సార్‌సీపీ అభ్యర్థులతో కలిసి ఆయన నామినేషన్ దాఖలు చేయడానికి వెళు ్తుండగా, పోలీసులు మార్గమధ్యంలో ఆయనను అడ్డుకుని ఈ చర్యకు పాల్పడ్డారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసుల తీరును తప్పుబట్టారు. ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల్లో



వైయస్సార్‌సీపీ అభ్యర్థులపై టీడీపీ నాయకులు మరియుశ్రేణులుభౌతికదాడులకుపాల్పడుతున్నా

యని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో మంత్రి సత్యకుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే టీడీపీ కూటమి నేతల అరాచకాలు పెరిగిపోతున్నాయని, అయినప్పటికీ పోలీసులు ఏమాత్రం స్పందించకుండా కేవలం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్ష నేతలను అణచివేసేందుకే ప్రభుత్వం ఇలాంటి అప్రజాస్వామిక పద్ధతులను అవలంబిస్తోందని వైయస్సార్‌సీపీ నాయకులు విమర్శిస్తున్నారు.

# రంగాపేట్ ఒడ్డెర కాలనీకి హై మాస్ లైట్లు మంజూరు చేసిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్,

**హైమస్ లైట్ల ప్రారంభోత్సవములో పాల్గొన్న జగిత్యాల నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ డాక్టర్ భోగ శ్రావణి**





జగిత్యాల జిల్లా ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలశీ రంగంపేట ఒడ్డెర కాలనీలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురిఎంపీ నిధులతో మంజూరైన హైమాస్ లైట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ . బోగ శ్రావణి పాల్గొన్నారు

ఈ హైమాస్ లైట్స్ ను గ్రామ సర్పంచ్ సర్పంచ్ పల్లపు మాధవి-బాపురాజు, ఉప సర్పంచ్ చెల్లా లావణ్య-మల్లేశం ప్రారంభించారు.ప్రజల అవసరాలను గుర్తించి, కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రంగాపేట్ ఒడ్డెర కాలనీలో హైమాస్ లైట్ల ఏర్పాటుకు ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి మంజూరు చేయడం జరిగింది.ప్రజల భద్రత, సౌకర్యం కోసం మరో అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కిధన్యవాదాలుతెలిపారు

ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లపు మాధవి బాపురాజు, ఉప సర్పంచ్ చెల్లా లావణ్య మల్లేశం, దండుగుల వంశీ, బీజేయం జిల్లా ప్రధాన కార్యదర్శి దిటి వెంకటేష్, మత్స్యకార సెల్ జగిత్యాల జిల్లా కన్వీనర్ బద్దెల గంగరాజం, చిరంజీవి, కళ్యాణ్, నవీన్, అరుణ్, నర్సయ్య, గజ్జల నరేష్, బుచ్చయ్య, బొట్టు నాంపల్లి, ప్రసాద్, సురేష్, లవన్, యశ్వంత్, జశ్వంత్, అరుణ్, ఎల్లారెడ్డి, బాల శేఖర్, అజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో వైయస్సార్‌సీపీ ఎంపీ గురుమూర్తి మరియు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం హౌస్ అరెస్ట్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

**తిరుపతి:**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. తిరుపతిలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్ననేపథ్యంలో, వైయస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులపై పోలీసులు మరియు అధికార యంత్రాంగం ఆంక్షలు విధించారు. ఇందులో భాగంగానే తిరుపతి పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) గురుమూర్తి మరియు శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) సిపాయి సుబ్రహ్మణ్యాలను పోలీసులు గృహనిర్బంధం (హౌస్ అరెస్ట్) చేశారు.

?స్థానిక బ్యాంకు ఎంప్లాయీస్ కాలనీలో ఉన్న ఎంపీ గురుమూర్తి నివాసం వద్ద పోలీసులు భారీ సంఖ్యలో మోహరించి, ఎవరూ బయటకు వెళ్లకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నామినేషన్ల ప్రక్రియను



అడ్డుకునేందుకే ప్రభుత్వం ఇలాంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతోందని వైయస్సార్‌సీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# భూపతిపూర్ లో మూడు లక్షల విలువైన బంగారం వెండి నగదు దొంగతనం

రాయికల్ ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో వారం రోజుల లోనే రెండు దొంగతనాలు జరుగడం కలకలం రేపు తుంది బుధవారం సిలివేరి సతీష్ కుటుంబ సభ్యులతో కలిసి కొమురవెల్లికి వెళ్ళగా రాత్రి ఇంటి తాళాలు పగలగొట్టి దొంగలు రెండు బంగారు ఉంగరాలు 6000 రూపాయలు నగదు ఇరవై తులాలు వెండి అపహరించారు అని ఇంటి యజమాని గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు

వరుస దొంగతనాలతో గ్రామస్తులు భయపడుతూ ఆందోళన చెందుతున్నారు పోలీసులు దొంగలపై వెంటనే చర్యలు పట్టు కోవాలని గ్రామస్తులు కోరుతున్నారు



# తెలుగుదేశం పార్టీకి భారీ షాక్: వైఎస్ జగన్ సమక్షంలో వైయస్సార్‌సీపీలో చేరిన సీనియర్ నేత గుండా లక్ష్మీదేవి



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

**అమరావతి:**

ఆంధ్రప్రదేశ్ ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సుమారు 40 ఏళ్ల పాటు పార్టీలో అత్యంత కీలకంగా వ్యవహరించిన సీనియర్ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే గుండా లక్ష్మీదేవి ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, అన్ని పదవులకు రాజీనామా చేశారు. తనకు గత ఎన్నికల్లో లేదా తదుపరి రాజకీయాల్లో టికెట్ నిరాకరించడమే తాను ఈ సంచలన నిర్ణయం తీసుకోవడానికి ప్రధాన కారణమని ఆమె బహిరంగంగా పేర్కొన్నారు.

పార్టీ నిర్ణయంపై తీవ్ర అసంతృప్తితో ఉన్న ఆమె, తన అనుచరులు మరియు ముఖ్య అనుయాయులతో కలిసి తాడేపల్లిలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో అధికారికంగా వైయస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. వైఎస్ జగన్ ఆమెను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ చేరిక కార్యక్రమంలో మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు అలాగే పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ పరిణామంతో స్థానిక రాజకీయాల్లో సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి.

# నామినేషన్ల పొడిగింపుపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఉన్నతస్థాయి సమీక్ష

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

అమరావతి:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల గడువును పొడిగించే కీలక అంశంపై చర్చించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం అత్యవసరంగా ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 100 మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు అలాగే నగర పంచాయతీలలో ఎన్నికల ప్రక్రియను నిన్న నిలిపివేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ మరియు పరిపాలనాపరమైన పరిస్థితులను రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు లోతుగా సమీక్షించారు. ఎన్నికల నిర్వహణపై తదుపరి తీసుకోవాల్సిన చర్యలు, నామినేషన్ల గడువు పెంపుపై




విధివిధానాల గురించి ఈ సమావేశంలో కూలంకషంగా చర్చించినట్లు సమాచారం. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే అధికారికంగా వెలువడే అవకాశం ఉంది.

# జగిత్యాల లో పేదలకు సీఎం సహాయనిధి అండ.. 111 మంది లబ్ధిదారులకు రూ.52.04 లక్షల చెక్కుల పంపిణీ- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

జగిత్యాల పట్టణంలోని మోతే రోడ్డు జిల్లా పార్టీ కార్యాలయంలో జగిత్యాల పట్టణానికి చెందిన 111 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.52,04,450 విలువైన చెక్కులను జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. చికిత్స ఖర్చుల భారంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ భరోసా కల్పిస్తోందని తెలిపారు.

జగిత్యాల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి ద్వారా సహాయం అందేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే







పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ఏఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి పాక్స్ చైర్మెన్ దామోదర్ రావు మాజీ మున్సిపల్ ఛైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్ టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ గట్టు సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి యనమల రామకృష్ణుడికి అస్వస్థత: కాకినాడ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

కాకినాడ:

ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆందోళన కలిగించే వార్త వెలువడింది. రాష్ట్రానికి చెందిన ప్రముఖ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడుఅకస్మాత్తుగాఅస్వస్థతకుగురయ్యారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు ఆయనను కాకినాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ వైద్యులు ఆయనకు



అత్యవసర వైద్య చికిత్స అందిస్తున్నారు.

ఈ విషయం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనేస్పందించియనమల రామకృష్ణుడు ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆయన కుటుంబ సభ్యులతో పాటు, వైద్యులతో ఫోన్ ద్వారా మాట్లాడి చికిత్స వివరాలను తెలుసుకున్నారు. యనమలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించడంతో పాటు, ఎప్పటికప్పుడు తనకు ఆరోగ్యంపై సమాచారం అందించాలని పార్టీ నేతలను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం ఎంపీ సానా సతీష్ బాబు పర్యవేక్షణలో యనమల రామకృష్ణుడికి వైద్య చికిత్స నిరంతరంగా కొనసాగుతోంది.

# ప్రజలకు ఎవరు మంచి చేస్తే వాళ్ళ తరుపున ఉంటాను: గుండా లక్ష్మీదేవి

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

అమరావతి:

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్యే గుండా లక్ష్మీదేవి తెలుగుదేశం పార్టీని (టీడీపీ) వీడి, వైఎస్ జగన్ సమక్షంలో వైయస్సార్‌సీపీలో చేరినట్లు అధికారికంగా వెల్లడైంది.

ఈ సందర్భంగా ఆమె మీడియా సమావేశంలో మాట్లాడూతూ... ప్రజలకు ఎవరైతే మెరుగైన మంచి చేస్తారో, వారి వైపే తాను నిలబడుతానని స్పష్టం చేశారు. తమ కుటుంబం గత 40 ఏళు ్లగా టీడీపీ పార్టీకి ఎనలేని సేవలు అందించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో




పార్టీ మారామని తెలిపారు. ఇకపై వైయస్సార్‌సీపీలో కొనసాగుతూ ప్రజలకు మరింత సేవలు అందిస్తానని ఆమె పేర్కొన్నారు. తాను పార్టీ మారడం వెనుక ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలు లేవని, కేవలం ప్రజాసేవ మాత్రమే ప్రధాన ఉద్దేశమని ఆమె తన ప్రకటనలో స్పష్టం చేశారు.

# ముదిరాజులను ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత నాది: సీఎం రేవంత్ రెడ్డి

## ట్యాంక్‌బండ్‌పై పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్య విగ్రహాలు ఏర్పాటు చేస్తాం

రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

ముదిరాజులను ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత తనదేనని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చే అంశంపై వచ్చే క్యాబినెట్ సమావేశంలో చర్చిస్తామని ప్రకటించారు. ఈ అంశంపై అధ్యయనం చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి, పూర్తి స్థాయిలో పరిశీలన జరిపిస్తామని వెల్లడించారు. గురువారం

రవీంద్ర భారతి లో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పండుగ సాయన్న జయంతి వేడుకలకి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, కొడంగల్ నియోజకవర్గంలో ముదిరాజుల జనాభా అత్యధికంగా ఉందని, వారు విశ్వసనీయమైన ప్రజలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పండుగ సాయన్న చరిత్రను స్మరించుకుంటూ, నిజాం పాలనలో భూస్వాములు పేదల భూములను ఆక్రమించుకుంటున్న సమయంలో వారికి అండగా నిలిచిన ధీరుడు సాయన్న అని కొనియాడారు. దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా దళాన్ని ఏర్పాటు చేసి పోరాడారని, పేదలకు ధాన్యం పంచడమే కాకుండా పేద ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. నిజాం పోలీసులు పండుగ సాయన్నను అరెస్టు చేసినప్పుడు నాటి వనపర్తి మహారాణి పెద్ద మొత్తంలో నిధులు చెల్లించి ఆయనను విడిపించారని సీఎం గుర్తుచేశారు. సాయన్నను అన్యాయంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మరణించి వందేళ్లు దాటినా నేటికీ నాట్లు, కోతల సమయంలో సాయన్న పాటలు వినిపిస్తున్నాయని చెప్పారు.



**కుల గణనతోనే బహుజనులకు గుర్తింపు**

బ్రిటిష్ పాలనలో కుల గణన జరిగిందని, వందేళ్ల తర్వాత తమ ప్రభుత్వం కుల గణన చేపట్టిందని రేవంత్ రెడ్డి తెలిపారు. కుల గణన కారణంగానే నేడు ప్రతి కులం తన జనాభా, హక్కులు, ప్రాతినిధ్యంపై బలంగా గళం వినిపించగలుగుతోందన్నారు. కుల గణనలో తమ జనాభా తక్కువగా నమోదైందని ఎవరైనా భావిస్తే, పూర్తి వివరాలు అందించాలని కోరారు. వాటిని పరిశీలించి అవసరమైతే లెక్కలను సవరిస్తామని హామీ ఇచ్చారు.

సరైన గణాంకాలు అందుబాటులో లేకపోవడం వల్లే గతంలో ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చలేకపోయారని పేర్కొన్నారు. ఈ అంశంపై ఇతర కులాలకు ఉన్న అపోహలు, అనుమానాలను కూడా నివృత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జటిలమైన ఎస్సీ వర్గీకరణను అమలు చేశామని, బీసీ కుల గణనను కూడా చేపట్టామని గుర్తుచేశారు.

**ముదిరాజులకు రాజకీయంగా ప్రాధాన్యం**

ముదిరాజులకు కాంగ్రెస్ పార్టీ తగిన ప్రాధాన్యం కల్పించిందని ముఖ్యమంత్రి తెలిపారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే శ్రీహరి ముదిరాజ్‌ను డీసీసీ అధ్యక్షుడిగా నియమించానని, ఆయనకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి మంత్రిని చేశానని వివరించారు. నీలం మధుకు ఎంపీ టికెట్ ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు.

ముదిరాజులకు ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చే అంశాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సూచిస్తున్నట్లు వెల్లడించారు. ముదిరాజులకు ప్రభుత్వంలో తగిన భాగస్వామ్యం కల్పించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

**గత ప్రభుత్వాల మంచి పథకాలను కొనసాగిస్తూ రెట్టింపు సంక్షేమం**

ప్రజా సంక్షేమం విషయంలో గత ప్రభుత్వాల మంచి పథకాలను కొనసాగిస్తూ మరింత విస్తృతంగా అమలు చేస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ హయాంలో కిలో రెండు రూపాయలకు బియ్యం అందించారని, తమ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తోందని చెప్పారు. రాష్ట్రంలో 3.48 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని పేర్కొన్నారు.

గత ప్రభుత్వాల కంటే రెట్టింపు స్థాయిలో సంక్షేమ కార్యక్రమాలను అందించేందుకు కృషి చేస్తున్నామని, ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కేసీఆర్ అమలు చేసిన మంచి పథకాలను కొనసాగిస్తూనే ప్రజలకు మరింత సంక్షేమాన్ని అందిస్తున్నామని వివరించారు. గద్దర్, అందెశ్రీ వంటి వ్యక్తులు తమ జీవితాలను సమాజం కోసమే అంకితం చేశారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర గీతాన్ని అధికారికంగా ప్రకటించుకున్నామని గుర్తుచేశారు.

# ఘనంగా ముగిసిన బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ సార్వజనిన్ దుర్గాపూజ వేడుకలు







**హైదరాబాద్, అక్టోబర్ 22:**
బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ (బీసీఏ) హైదరాబాద్ ఆధ్వర్యంలో అక్టోబర్ 15 నుంచి 20వ తేదీ వరకు బంజారా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 53వ సార్వజనిన్ దుర్గాపూజ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఆరు రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాల్లో హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన బెంగాలీ సమాజ సభ్యులు, వివిధ సంస్కృతులకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక ఐక్యత, సామాజిక సమైక్యతకు ఈ వేడుకలు ప్రతీకగా నిలిచాయి.

ఈ సందర్భంగా బీసీఏ అధ్యక్షుడు సంజయ్ పాన్ మాట్లాడుతూ.. ఈ ఏడాది దుర్గాపూజ వేడుకల్లో భక్తి, సంప్రదాయం, సంస్కృతి, సామాజిక ఐక్యతగా నిలిచాయని తెలిపారు. పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ బెంగాలీ వంటకాలు, పండుగ సందడి ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. బీసీఏ కార్యవర్గ సభ్యుడు బిప్లబ్ ముఖోపాధ్యాయ్ మాట్లాడుతూ.. సందర్శకులందరికీ సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**ముఖ్య అతిథిగా నవీన్ మిట్టల్**

తెలంగాణ ప్రభుత్వ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారని వివరించారు. ఐదు దశాబ్దాలకు పైగా సాంస్కృతిక సంప్రదాయాలను పరిరక్షిస్తూ, ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువస్తున్న బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ సేవలను ఆయన అభినందించారు. సంస్థ సహాయ ప్రధాన కార్యదర్శి, పీఆర్ --మీడియా సమన్వయకర్త డాక్టర్ త్రిషీతా ముఖర్జీ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల ద్వారా సంస్థ కార్యక్రమాల గురించి తెలుసుకుని ఈ ఏడాది పలువురు కొత్తవారు వేడుకల్లో పాల్గొన్నారని, సంస్థతో అనుబంధం ఏర్పరచుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.

# మెండే లింగస్వామి పార్థివదేహానికి నివాళులు అర్పించిన భారతదేశ క్రీడాయ్ ప్రెసిడెంట్ గుమ్మ రామ్ రెడ్డి

**ట్రైనెట్ న్యూస్, అక్టోబరు2**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామం నివాసి మెండే లింగస్వామి యాదవ్ నిన్న రాత్రి పాముకాటుతో మరణించారు.భారతదేశం క్రీడాయ్ ప్రెసిడెంట్ అయిన పెద్ద కంపెనీకి అధిపతి అయిన తన కంపెనీలో పనిచేసిన ఉద్యోగి చిన్న వయసుల్లో (38) చనిపోతే తన షెడ్యూల్స్ అన్ని కాన్సల్ చేసుకొని బాధిత కుటుంబానికి అండగా తనకు భార్య 5సం ల కొడుకు 3సం ల కొడుకు ఉన్నారని తెలుసుకొని అలాగే 14సం లు తన చేతిలోనే ఉద్యోగి పెరగడం తను దూరం అవ్వడం ఆయనకు మనసు చలించి ధైర్యాన్ని నింపడం కోసం గుమ్మ రామ్ రెడ్డి-సరళ దంపతులు వచ్చి ఆ కుటుంబంన్నీ పరామర్శించారు.నిజంగా మీ



నిబద్ధతకు ధన్యవాదాలు అంతిమ యాత్రలో గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో జనసేన ఎన్నికల ప్రచార జోరు...

## గాజు గ్లాసుకు ఓటేయాలని కడారి తమ్మయ్య నాయుడు విజ్ఞప్తి







**1 నుంచి 5 వార్డుల్లో ఇంటింటి ప్రచారం.. పాల్గొన్న కూటమి నేతలు**

**గొల్లప్రోలు, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు2**
గొల్లప్రోలు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కడారి తమ్మయ్య నాయుడు గురువారం పట్టణంలోని 1వ వార్డు నుంచి 5వ వార్డు వరకు విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జనసేన పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రచారంలో భాగంగా తమ్మయ్య నాయుడు స్థానికులను నేరుగా కలుసుకుని జనసేన పార్టీ ఎన్నికల గుర్తు గాజు గ్లాసుపై ఓటు వేసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రచార మార్గంలో పలుచోట్ల మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. జనసేన కార్యకర్తల నినాదాలు, కూటమి నాయకుల సందడి మధ్య ప్రచారం ఉత్సాహంగా సాగింది.

కూటమి నేతల సమన్వయం

ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు చిట్టా మధుతో పాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు. మూడు పార్టీల నాయకులు కలిసి ప్రచారం నిర్వహించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.

అభివృద్ధే ప్రధాన అజెండాలి

మాధురి విద్యాసంస్థల అధినేతగా గుర్తింపు పొందిన కడారి తమ్మయ్య నాయుడు, గొల్లప్రోలు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. పట్టణంలో తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రహదారులు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఆకాంక్షలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలతో మమేకమవుతూ వారి మద్దతు కూడగట్టేందుకు జనసేన అభ్యర్థి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. వార్డులవారీగా ప్రచారాన్ని విస్తరిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మహిళల హారతులు, కార్యకర్తల ఉత్సాహం, కూటమి నేతల భాగస్వామ్యంతో గొల్లప్రోలు పట్టణంలో ఎన్నికల సందడి మరింత పెరిగింది.

# పత్తి కొనుగోళ్లకు సర్వం సిద్ధం.. అని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మంత్రి ఆదేశం

## పత్తి రైతుకు ధరల భరోసా కల్పించాలి.. అధికారులకు తుమ్మల దిశానిర్దేశం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**
రాష్ట్రంలో 2026-27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి పత్తి కొనుగోలు కేంద్రాలను గత ఏడాది మాదిరిగానే ప్రారంభించి, రైతులకు కనీస మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత, జౌళి శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో మార్కెటింగ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్రంలో పత్తి సాగు, ఉత్పత్తి అంచనాలు, మార్కెట్ ధరలు, సీసీఐ కొనుగోళ్లకు చేసిన ఏర్పాట్లు, రైతులకు అందిస్తున్న సౌకర్యాలపై సమీక్షించారు. పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, కొనుగోళ్లలో జాప్యం లేకుండా చూడటం, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవడం ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుత 2026-27 ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 48.20 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరగగా, 29.43 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. గత సీజన్‌లో 50.73 లక్షల ఎకరాల్లో సాగు జరగగా, 28.33 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదైంది.

దేశవ్యాప్తంగా ప్రస్తుత సీజన్‌లో 271.06 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరగగా, 133.04 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా. గత సీజన్‌లో 148.02 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదైంది. దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం సహా ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పత్తి ఉత్పత్తి తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో, రాష్ట్రంలో కొనుగోళ్ల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని మంత్రి సూచించారు.

**కనీస మద్దతు ధర రూ.8,667.. రైతులకు ధరల భరోసా**

కేంద్ర ప్రభుత్వం 2026-27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు పత్తి కనీస మద్దతు ధరను క్వింటాల్‌కు రూ.8,667గా ప్రకటించింది. ప్రస్తుతం తెలంగాణలో పత్తి మోడల్ మార్కెట్ ధర సుమారు రూ.9,000గా ఉందని అధికారులు వివరించారు. ఇది కనీస మద్దతు ధర కంటే రూ.333 అధికం.

మార్కెట్ ధరలు కనీస మద్దతు ధర కంటే ఎక్కువగా ఉన్నప్పుడు రైతులు బహిరంగ మార్కెట్లో విక్రయించుకోవచ్చని, ధరలు తగ్గి కనీస మద్దతు ధర కంటే దిగువకు వచ్చినప్పుడు సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తిని విక్రయించుకునే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు సీసీఐ, మార్కెటింగ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

పత్తిలో తేమ శాతం, నాణ్యత ఆధారంగా సీసీఐ నిబంధనల ప్రకారం కొనుగోలు ధర నిర్ణయిస్తారని, రైతులు పత్తిని విక్రయించే ముందు నాణ్యత ప్రమాణాలు, తేమ శాతాన్ని పరిశీలించుకోవాలని సూచించారు.

**335 జిన్నింగ్ మిల్లులు కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై**

2026-27 సీజన్‌లో పత్తి కొనుగోళ్ల కోసం సీసీఐ గత సీజన్‌లో ఉన్న 122 కొనుగోలు కేంద్రాల సంఖ్యను 133కు పెంచింది. రాష్ట్రంలో రోజుకు 1,09,035



బేళ్ల సామర్థ్యంతో 356 జిన్నింగ్ మిల్లులు ఉండగా, ఇప్పటివరకు 30 జిల్లాల్లో 335 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేసినట్లు అధికారులు తెలిపారు.

పత్తి కొనుగోళ్లకు సంబంధించి 11-08-2026న రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించి, సీసీఐ, సంబంధిత శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులకు అవసరమైన సూచనలు ఇచ్చినట్లు వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, పత్తి నాణ్యత పరీక్షలు, జిన్నింగ్, బేళ్ల తయారీ, గోదాములకు రవాణా, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ కమిటీలు పత్తి మార్కెట్ ధరలు, కొనుగోళ్ల పురోగతి, కొనుగోలు కేంద్రాల్లో సమస్యలను నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు.

దేశంలోని ఇతర ప్రధాన పత్తి మార్కెట్లతో పోలిస్తే తెలంగాణలో కొన్ని మార్కెట్లలో ధరలు తక్కువగా ఉండటానికి గల కారణాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గుజరాత్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో పత్తి గింజల ప్రాసెసింగ్ యూనిట్లు, స్పిన్నింగ్ పరిశ్రమల సంఖ్య, సామర్థ్యం తక్కువగా ఉండటం కూడా ధరలపై ప్రభావం చూపుతోందని అధికారులు వివరించారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పత్తి ప్రాసెసింగ్, స్పిన్నింగ్, ఆయిల్ పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన అవకాశాలను పరిశీలించాలని మంత్రి సూచించారు. ఇతర రాష్ట్రాల్లో పరిశ్రమలకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, రాయితీలు, సౌకర్యాల వివరాలను సేకరించి, తెలంగాణలో పత్తి ఆధారిత పరిశ్రమల విస్తరణకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

మార్కెటింగ్ శాఖ, సీసీఐ అధికారులు బహిరంగ మార్కెట్లో పత్తి ధరలను ప్రతిరోజూ సమీక్షిస్తూ, ధరల వ్యత్యాసాలకు గల కారణాలను విశ్లేషించాలని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో పత్తి ప్రాసెసింగ్ సామర్థ్యం పెరిగితే స్థానికంగా పత్తికి డిమాండ్ పెరిగి, రైతులకు మెరుగైన ధరలు లభించే అవకాశాలు ఉంటాయని తెలిపారు.

**నాణ్యమైన పత్తి సేకరణపై ప్రత్యేక దృష్టి**

పత్తి కొనుగోళ్లలో తెలంగాణ దేశంలో ముందంజలో ఉండటానికి రాష్ట్రంలో పండించే నాణ్యమైన పత్తి ప్రధాన కారణమని మంత్రి పేర్కొన్నారు.రైతులు పండించిన పత్తిని సేకరించి మార్కెట్లకు తరలించే సమయంలో నాణ్యత దెబ్బతినకుండా రైతులకు అవగాహన కల్పించాలని, కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలను కాపాడటం ద్వారా రైతులకు మెరుగైన ధర లభించడంతో పాటు సీసీఐ కొనుగోళ్లు కూడా సజావుగా సాగుతాయని తెలిపారు.

**కపాస్ కిసాన్ యాప్‌తో రైతులకు సౌలభ్యం**

పత్తి కొనుగోళ్లలో పారదర్శకత పెంచేందుకు కపాస్ కిసాన్ యాప్, ఆన్‌లైన్ చెల్లింపులు, రైతుల వివరాల ధ్రువీకరణ వంటి డిజిటల్ విధానాలను అమలు చేస్తున్నారు. అక్టోబర్ 21 నాటికి 12,75,185 మంది రైతులకు సంబంధించిన 21,58,938 వివరాలను కపాస్ కిసాన్ యాప్‌తో అనుసంధానం చేసినట్లు అధికారులు తెలిపారు.

రైతులు పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే ముందు యాప్‌లో నమోదైన వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. జిల్లాకు నిర్ణయించిన సగటు దిగుబడి కంటే ఎక్కువ పత్తి దిగుబడి ఉన్న రైతులు అదనపు దిగుబడి ధ్రువీకరణ కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)ను సంప్రదించాలి. కౌలు రైతులు తమ పేర్ల నమోదు కోసం సంబంధిత ఏఈఓను సంప్రదించి, అవసరమైన భూమి, ఆధార్, మొబైల్ వివరాలను అందించాలని అధికారులు సూచించారు. భూ యజమాని ధ్రువీకరణ అనంతరం నమోదు ప్రక్రియ పూర్తవుతుంది.

**టోల్‌ఫ్రీ, వాట్సాప్ సేవలు అందుబాటులోకి**పత్తి రైతులకు సమాచారం, సహాయం అందించేందుకు మార్కెటింగ్ శాఖ 1800-599-5779 టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. అలాగే 8897281111 వాట్సాప్ నంబర్ ద్వారా పత్తి కొనుగోళ్లకు సంబంధించిన వివరాలను తెలుసుకునే సౌకర్యం కల్పించింది.

ఈ సేవల ద్వారా రైతులు సీసీఐ ద్వారా ఎంత పత్తి విక్రయించవచ్చో, విక్రయించిన పంట విలువ, చెల్లింపుల స్థితి, కొనుగోలు కేంద్రాల్లో వేచి ఉండే సమయం తదితర వివరాలను తెలుసుకోవచ్చు. అన్ని మార్కెట్ యార్డుల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి, కొనుగోలు కేంద్రాల్లో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు.

రైతులు పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు తేమ శాతాన్ని పరీక్షించుకునేందుకు రాష్ట్రంలోని రైతు వేదికల వద్ద మాయిశ్చర్ మీటర్లను అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు.

**రైతులకు మంత్రి విజ్ఞప్తిలి**

రైతులు ప్రస్తుత మార్కెట్ ధరలను పరిశీలించి, కనీస మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తున్నప్పుడు బహిరంగ మార్కెట్లో పత్తిని విక్రయించుకోవాలని మంత్రి సూచించారు. మార్కెట్ ధర తగ్గినప్పుడు సీసీఐ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో నిబంధనలకు అనుగుణంగా పత్తిని విక్రయించుకోవాలని కోరారు. పత్తి కొనుగోళ్లలో పారదర్శకత, రైతులకు ధరల భరోసా, సకాలంలో చెల్లింపులు, కొనుగోలు కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.

# ఎల్‌నినో వచ్చినా.. విద్యుత్ కొరత రాకుండా పటిష్ట చర్యలు

## రోజువారీ విద్యుత్ ఉత్పత్తిని 140 మిలియన్ యూనిట్లకు పెంచాలి

**-యాదాద్రి ప్లాంట్‌లో రెండు యూనిట్లకు కోల్ ఇండియా నుంచి ప్రత్యామ్నాయ బొగ్గు సరఫరా**
**-మూతపడిన పరిశ్రమల విద్యుత్ బకాయిల చెల్లింపులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అవకాశం**
**-విద్యుత్ బకాయిల పరిష్కారానికి వెసులుబాటు కల్పించేలా డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు**
**-థర్మల్ విద్యుత్ ఉత్పత్తి, సరఫరాపై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**
ఎల్‌నినో ప్రభావంతో జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గే అవకాశం, రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ పెరిగే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో విద్యుత్ కొరత తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. రానున్న రబీ, వేసవి సీజన్లలో వ్యవసాయ, గృహ విద్యుత్ అవసరాలను సమర్థంగా తీర్చేందుకు థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని రోజుకు 140 మిలియన్ యూనిట్లకు పెంచేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో గురువారం విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, బకాయిల అంశాలపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రోజువారీ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సగటున 91 మిలియన్ యూనిట్లకు చేరిందని, ఇటీవల ఒక్కరోజులో 118 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి నమోదైందని అధికారులు వివరించారు. ఈ స్థాయి నుంచి ఉత్పత్తిని మరింత పెంచి రోజుకు 140 మిలియన్ యూనిట్ల లక్ష్యాన్ని చేరుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలోని రెండు యూనిట్లకు బొగ్గు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా కోల్ ఇండియా లిమిటెడ్ నుంచి ప్రత్యామ్నాయ బొగ్గు సరఫరా అనుసంధానాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మార్గం ద్వారా బొగ్గు సరఫరా నవంబర్ నుంచి ప్రారంభం అవుతుందని



వెల్లడించారు.

విద్యుత్ ఉత్పత్తి పెంపులో భాగంగా యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. "ఈ కేంద్రంలోని 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాలుగు యూనిట్లు ఇప్పటికే విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. ఐదో యూనిట్‌ను ఈ నెల 20న గ్రిడ్‌కు అనుసంధానించామని, మిగిలిన సాంకేతిక,నిర్వహణపరమైనసమస్యలనయుద్ధప్రాతిపదికన పరిష్కరించి, ఐదో యూనిట్‌ను పూర్తిస్థాయి వాణిజ్య కార్యకలాపాల్లోకి తీసుకువస్తున్నామని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. "టీజీజెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాల రోజు వారీ సగటు ఉత్పత్తి 2024-25 సంవత్సరంలో 65.90 మిలియన్ యూనిట్లు, 2025-26 ఆర్థిక సంవత్సరంలో సుమారు 76.46 మిలియన్ యూనిట్లు ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ 21 నాటికి 90.97 మిలియన్ యూనిట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రోజుకు 14.51 మిలియన్ యూనిట్ల మేర, సుమారు 19 శాతం పెరుగుదల నమోదైంది. అక్టోబర్ 16న ఒక్కరోజులో 118 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి" జరిగిందని అధికారులు తెలిపారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లోని అన్ని యూనిట్లు గరిష్ఠ సామర్థ్యంతో పనిచేసేలా చూడాలని, ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌ను పెంచాలని, ఉత్పత్తిని రోజువారీ సమీక్షిస్తూ లక్ష్య సాధన దిశగా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని భట్టి విక్రమార్క ఆదేశించారు.

మూతపడిన పరిశ్రమల విద్యుత్ బకాయిల చెల్లింపులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ అవకాశం

తెలంగాణ రాష్ట్రంలో మూతపడిన పరిశ్రమలకు పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిల చెల్లింపుల విషయంలో వన్‌టైమ్ సెటిల్‌మెంట్ విధానం ద్వారా బకాయిల చెల్లింపును సులభతరం చేసి, వినియోగదారులకు ప్రయోజనం కలిగించేలా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. మూతపడిన పరిశ్రమల యాజమాన్యాలతో సమన్వయం చేసుకొని, విద్యుత్ బకాయిల పరిష్కారానికి అందుబాటులో ఉన్న అవకాశాలు, నిబంధనలపై అవగాహన కల్పించాలని ం+ూణజూ, ం+చీణజూ సీఎండీలను డిప్యూటి సిఎం ఆదేశించారు. ఈ విధానం ద్వారా అర్హత కలిగిన పరిశ్రమలకు బకాయిల చెల్లింపుల్లో కొంతమేర వెసులుబాటు లభించడంతో పాటు, విద్యుత్ పంపిణీ సంస్థలకు దీర్ఘకాలిక బకాయిల వసూళ్లకు అవకాశం కలుగుతుందన్నారు. అలాగే సింగరేణి, జెన్‌కో, ట్రాన్స్‌కో తదితర సంస్థలకు వివిధ విభాగాల నుంచి రావాల్సిన బకాయిల వసూలుకు చర్యలు చేపట్టాలని ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా దానికి అనుగుణంగా ఉత్పత్తి, ప్రసారం, సరఫరా వ్యవస్థలను సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి, జెన్‌కో సీఎండీ హరీశ్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఆర్పిడిసిఎల్ సీఎండీ ముషారఫ్, సింగరేణి డైరెక్టర్ గౌతం పోట్రు తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శుక్రవారం, అక్టోబర్,23, 2026
www.trinetnews.com

# కారంపూడి 1 ఎంపీటీసీ అభ్యర్థి గాతండా మస్తాన్ జానీ

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:



కారంపూడి 1 ఎంపీటీసీ అభ్యర్థి గాతండా మస్తాన్ జానీ S/o మాబు వలి నామినేషన్ దాఖలు

కారంపూడి మండలం ఎంపీటీసీ 1 గా కారంపూడి పట్టణ వాసులు తండా మస్తాన్ జానీ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన నామినేషన్ వేశారు. ఆయన వెంట పంగులూరు అంజయ్య, కటికల బాలకృష్ణ పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

# వడ్త్య మణి మృతి చాలా బాధాకరం

**- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్**

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

దేవరకొండ మండలం లోని వడ్త్య తండా గ్రామానికి చెందిన వడ్త్య మణి మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు.

మణి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు లర్పించిన భీల్యానాయక్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆ కుటుంబానికి రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాల్ రామ్ నాయక్, స్థానిక ఉప సర్పంచ్ వడ్త్య పార్వతి రఘు నాయక్, వడ్త్య దాసు, వడ్త్య బాలోజీ, మాజీ సర్పంచ్ కేతావత్ బంగారి జగన్ నాయక్, వడ్త్య గిరి, శంకర్ నాయక్, రవి, శ్రీను నాయక్, నేనావత్ నాగార్జున, వడ్త్య సురేష్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పండుగ సాయన్న అందరికీస్ఫూర్తిదాయకం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**- అణగారిన, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పండుగ సాయన్న కనబరిచిన ధైర్యసాహసాలు, తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు**

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

గురువారం మెదక్ కలెక్టరేట్ క్యాంప్ ఆఫీస్ లో పండుగ సాయన్న జయంతి వేడుకలను నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆనాటి భూస్వాములు, దొరల అరాచకాలకు వ్యతిరేకంగా పండుగ సాయన్న వీరోచితంగా పోరాడారని కొనియాడారు. సామాజిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలిచి పోరాటం సాగించిన ఆయన ధైర్యసాహసాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.

పండుగ సాయన్న ఒక వర్గానికే పరిమితం కాకుండా అన్ని వర్గాల ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డి పి ఆర్ వో రామచంద్ర రాజు, క్యాంప్ ఆఫీస్ కార్యాలయ సిబ్బందికి తదితరులు పాల్గొన్నారు.కలెక్టరేట్లో డి ఆర్ వో అంబదాస్ రాజేశ్వర్ రాజేశ్వర్ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్ ముది రాజ్ సంఘం నాయకులు, యువజన సంఘాలు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అర్లి గో డిసెర లో కొమరం భీం జయంతి వేడుకలు.



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

లోకేశ్వరం మండలంలోని మండల వ్యాప్తంగా కొమరం భీం జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు అలాగే మండలంలోని అర్లీ గో డిసెరలో కొముురం భీమ్ జయంతి వేడుకలను న్యాయ క్ పోడ్ సంఘ సభ్యులు గ్రామస్తులు నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ ప్రసన్న వినోద్ మాట్లాడుతూ కొమరం భీమ్ జల్ జంగల్ జంగల్ జమీన్ నినాదంతో, నిజాములను వనికించారని , ఆదివాసి హక్కుల కోసం పోరాటాలు చేశారని తెలంగాణ కోసం అహర్నిశలు పోరాటం చేశారని తాను చేసిన మరిన్ని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు కుల పెద్దలు అధ్యక్షులు బి సాయన్న ఉపాధ్యక్షుడు అది కిషోర్ బి సాయి అన్న జే నర్సయ్య.

# పక్కగా భూ రీ సర్వే జిల్లా అదనపు కలెక్టర్ నగేష్





**- పక్కగా భూ రీ సర్వే చేసి భూ తగాదాలను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు**

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

గురువారం మనోహరాబాద్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. పక్కగా భూ సర్వే నిర్వహించి , రైతులకు భూ తగాదాలు లేకుండా చూడాలన్నారు. ఇప్పటికే 1200 ఎకరాల్లో భూ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో అధికారులందరూ పక్కా వివరాలతో సర్వే నిర్వహించాలన్నారు .

ఈ కార్యక్రమం లో ఆర్డీవో తూప్రాన్ బావయ్య ఎ డి ల్యాండ్ సర్వే కిషన్, తాహాసిల్దార్ ఆంజనేయులు, నాగరాజు, ప్రశాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

**- డిండి లిఫ్ట్ ప్రాజెక్టును నిలిపివేయాలి అని పాలమూరు ప్రయోజనాలను కాపాడేందుకు లక్ష సంతకాల సేకరణ...**

**- పండుగ సాయన్న జయంతి సందర్భంగా,పండగ సాయన్న స్ఫూర్తితో లక్ష సంతకాల సేకరణ మహోద్యమం :**

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:





పాలమూరు ప్రాంత అభివృద్ధికి కీలకమైన సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని,పాలమూరు ప్రజల ప్రయోజనాలకు నష్టం కలిగించే విధంగా చేపడుతున్న డిండి లిఫ్ట్ ప్రాజెక్టును నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ, పండుగ సాయన్న జయంతి సందర్భంగా ఈరోజు ఉమ్మడి మహబూబ్‌నగర్ పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ (యూఎంపిపిఎస్ జెఏసి) ఆధ్వర్యంలో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కల్వకుర్తి పట్టణంలో చేపట్టడం జరిగింది.దశాబ్దాలుగా పాలమూరు ప్రాంత రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని అనేక ప్రాజెక్టులు ఇంకా పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జేఏసీ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ఈ ప్రాంతానికి న్యాయంగా దక్కాల్సిన నీటి వాటాను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే,డిండి లిఫ్ట్ ప్రాజెక్టు కారణంగా ప్రభావితమయ్యే గ్రామాల ప్రజల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిగణనలోకి తీసుకోవాలని,ముఖ్యంగా ఎర్రవెల్లి గ్రామ ప్రజల ఆందోళనలను పరిష్కరించకుండా ముందుకు వెళ్లకూడదని కోరారు. ప్రజల జీవనోపాధి,గ్రామాల భవిష్యత్తు,రైతుల ప్రయోజనాలకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ లక్ష సంతకాల సేకరణ ద్వారా పాలమూరు ప్రజల గొంతును ప్రభుత్వానికి,ప్రజాప్రతినిధులకు వినిపించడమే తమ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రాంతానికి సాగునీరు,రైతులకు న్యాయం,పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి సాధించే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు.పాలమూరు నీళ్లుపాలమూరు రైతుల హక్కు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి.డిండి లిఫ్ట్‌పై ప్రజల అభ్యంతరాలను పరిష్కరించాలి అని జేఏసీ నాయకులు నినదించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు,స్థానిక ప్రజలు,రైతులు పాల్గొని లక్ష సంతకాల ఉద్యమానికి తమ మద్దతు తెలిపారు.

# ఆర్ నడింపల్లె ఎంపీటీసీకి వైసీపీ పార్టీ అభ్యర్థి గా శోభ నామినేషన్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:



రామసముద్రం మండలంలోని ఆర్ నడింపల్లె ఎంపీటీసీ స్థానానికి వైసీపీ పార్టీ అభ్యర్థి శ్రీ రాములపల్లె గ్రామానికి చెందిన శోభ గురువారం నామినేషన్ పత్రాలను సమర్పించారు. రామసముద్రం ఎంపీడీవో కార్యాలయంలోని నామినేషన్ కేంద్రానికి చేరుకుని ఆర్వో మనోహర్ కు పత్రాలు అందజేశారు. మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుండటంతో వివిధ పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేస్తున్నారు

# దసరకు అందని చేయూత పెన్షన్లు..

**- తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ తుంగతుర్తి మండల అధ్యక్షులు**

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:



రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దసరాకు చేయూత పెన్షన్లు ఇస్తామని చెప్పి, వికలాంగులు.. వితంతువులు. ఒంటరి మహిళలు. నేత, గీత, కార్మికుల నుండి వేలాది దరఖాస్తులు తీసుకొని, దసరా వెళ్ళినప్పటికి ఏ ఒక్కరికి పెన్షన్ ఇచ్చే కార్యక్రమం ప్రారంభించలేదని అన్నారు. తుంగతుర్తి పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ మొదటి సారి ఆగస్టు 15అని చెప్పిన ప్రభుత్వం సెప్టెంబర్ 15 అని దాట వేసి దసరా కు తప్పని సరి అని వాయిదా పెట్టిన దరఖాస్తూ చేసుకొని ఎదిరి చూసిన లబ్ది దారులకు నిరాశే ఎదురైంది. అధికారం రావడానికి ఎన్నో అబద్దాలు చెప్పి అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ప్రజలను మోసం చేసిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి నేటి వరకు మూడేండ్లు పూర్తి అవుతున్న ఏ ఒక్కటీ కూడ అన్న మాట ప్రకారం అమలు చేయలేదని అన్నారు. విజ్నులు, మేధావులు, పట్టభద్రులు, నిరీద్యోగులు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు వాయిదాలు వేస్తూ మరోసారి అన్ని వర్గాల ప్రజలను మోసం చేయాలని చూసే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణ పాఠం చెప్పాలని అన్నారు.దసరా సందర్భంగా కొత్తగూడెం గ్రామంలో జరిగిన స్వల్ప ఘర్షణ లో పోలీసులు నిస్పక్షపాతంగ వ్యవహారించాలని, ఘర్షణ కు కారణమైన వారిపై చట్టపరమైన చెర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపిపి మట్టిపెల్లి శ్రీశైలం, సర్పంచ్ మేడదుల రమేష్, ఉప సర్పంచ్ పాందవుల మహేష్ ఇరుగు వేణు తదితరులు పాల్గొన్నారు

# రుద్రవరం ఎంపీటీసీ అభ్యర్థిగా బీజేపీ తరపున పి.మహేశ్వరి నామినేషన్ దాఖలు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:



నంద్యాల జిల్లా, పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామం నుంచి బీజేపీ ఎంపీటీసీ అభ్యర్థిగా పి. మహేశ్వరి ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు.

ఈ సందర్భంగా అభ్యర్థి పి. మహేశ్వరి మాట్లాడుతూ, రుద్రవరం గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి ఆదరించాలని, ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు.ఖీ

ఈ సందర్భంగా నందికొట్కూరు నియోజకవర్గ సీనియర్ బీజేపీ నాయకులు చల్లా దామోదర్ రెడ్డి, బీజేపీ పాములపాడు మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రుద్రవరం గ్రామ బీజేపీ నాయకులు పి.ప్రవీణ్ కుమార్, ఎం.సునీత, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణయ్య, బీజేపీ కార్యకర్తలు సూర్యం, వెంకటేశ్వర్లు, సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# మాచర్లలో పలు వార్డులలో యనుముల సుష్మ కేశవరెడ్డి కు స్థానికుల ఆత్మీయ స్వాగతం

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

స్థానికుల ఆత్మీయ స్వాగతం. ప్రజలతో ముఖాముఖి. సమస్యలపై చర్చ.. పలు వార్డులలో ఆత్మీయ వాతావరణంలో ఎనుముల సుష్మా కేశవరెడ్డి సమావేశం జరిగింది. మాచర్ల మున్సిపల్ కూటమి చైర్మన్ అభ్యర్థి సుష్మ కేశవరెడ్డి గురువారం పలు వార్డులలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ఈ సమావేశంలో స్థానికులతో మమేకమయ్యారు.

ఈ సందర్భంగా సుష్మ కేశవరెడ్డి స్థానికులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు, కాలనీలో నెలకొన్న సమస్యలు,అభివృద్ధికిసంబంధించినఅంశాలను తెలుసుకున్నారుప్రజలు తమ సమస్యలను, సూచనలను ఆమె దృష్టికి తీసుకురాగా, వాటిని శ్రద్ధగా ఆలకి స్తూప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యమిచ్చారు.

ప్రజలతో నేరుగా మమేకమై వారి అవసరాలను తెలుసుకోవడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది.మాచర్లపట్టణసమగ్రాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి కూడా వివరించారు. స్థానికుల సూచనలు,అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ మాచర్ల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.



ఈ కార్యక్రమంలో దేశం పార్టీ అభ్యర్థులు పోలా చిన్న సత్యనారాయణ, మద్దిగపు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అల్లం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎండీ లే అవుట్ లో ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు..

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన వీరయోధుడు కొమరం భీమ్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కొమరం భీమ్ చిత్రపటానికి కంబాల శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన విప్లవ వీరుడు, గిరిజన పోరాట యోధుడు కొమరం భీమ్ అన్నారు. నిజాం పాలనలో గిరిజనులు ఎదుర్కొన్న అన్యాయాలు, అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన కొమరం భీమ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. 1901 అక్టోబర్ 22న జన్మించిన కొమరం భీమ్ గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం సాగించారన్నారు. ఆదివాసీలకు నీరు, అడవి, భూమిపై హక్కులు ఉండాలనే లక్ష్యంతో జల్‌జంగల్‌జమీన్ అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని, గిరిజనుల భూములను కాపాడటం, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం, దోపిడీకి



వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేయడం కోసం కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# సాంఘిక సంక్షేమగురుకుల పాఠశాలల రూపశిల్పి ఎస్ ఆర్ శంకరన్(రిటైర్డ్ ఐఏఎస్)

**- డెమొక్రటిక్ పిఆర్టియు జగ్గయ్య పేట మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడిన ఎస్సార్ శంక రన్ జయంతి వేడుకలు**

**- ముఖ్యఅతిధిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను**

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:




సాంఘిక సంక్షేమ పాఠశాలల రూపశిల్పిగా అణగారిన వర్గాలకు అత్యున్నత సేవలందించిన. ఐఏఎస్ అధికారిగా చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే మహోన్నత అధికారి ఎస్ ఆర్ శంక రన్ అని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు. డాక్టర్ బి శ్రీను అన్నారు.

డెమొక్రటిక్ పిఆర్టియు జగ్గయ్యపేట మండల శాఖ ఆధ్వర్యంలో సాయంత్రం. డా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమగురుకుల బాలికల పాఠశాల కళాశాల బలుసు పాడు లో ఎస్సార్ శంకరన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను మాట్లాడుతూ అప్పటి ప్రభుత్వ కార్యదర్శిగా ఉన్న ఎస్ ఆర్ శంకరన్ ఆలోచన వలన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు ఏర్పాటు జరిగిందని ఆ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ల లో చదువు కున్న వేలాది మంది విద్యార్థులు సమాజంలో గొప్ప వ్యక్తులుగా రూపొందించ బడ్డారని అంటూ ఈ సందర్భంగా వారి సేవలను ప్రస్తుతించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి లక్ష్మీ సుజాత మాట్లాడుతూ డెమొక్రటిక్ పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం వారు ఆధ్వర్యంలో ఉత్తమ సేవలందించిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులకు ఎస్ ఆర్ శంక రన్ ప్రతిభా పురస్కారాలు. అందజేయడం. అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ పిఆర్టియు జగ్గయ్యపేట మండల శాఖ. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు. దారావత్ పాండు ఆర్ నాగేశ్వరరావు. జిల్లా కార్యదర్శి. బి శ్రీనివాస్ ఉపాధ్యాయ మిత్రులు ఎస్ పవన్ కళాశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీజనసేన సమన్వయంతో ఎన్నికల కార్యాచరణపై కీలక సమావేశం

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:



పెనమలూరు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా టీడీపీజనసేన పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే దిశగా సమావేశం నిర్వహించారు.

పెనమలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ త్రీమెన్ కమిటీ సభ్యులతో ఎన్నికల సమావేశం నిర్వహించి, ఎన్నికల కార్యాచరణ,పరస్పర సమన్వయం, కూటమి అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు శ్రీ కొమ్మాలపాటి శ్రీధర్ ,కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ వీరంకి గురుమూర్తి ,పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బోడే ప్రసాద్ ,టీడీపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ఐక్యతే బలంఢ సమన్వయంతో విజయం మన లక్ష్యం!

ఈ కార్యక్రమంలో అనుములు ప్రభాకర్ గారు ఆనంద ప్రసాద్ వడ్డీ జీవ వీరన్ ఆంజనేయులు పాల్గొన్నారు

# ఆలూరులో స్థానిక సంస్థలఎన్నికల సమరానికి మేము సైతం సిద్ధం అంటూ ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు వేసిన సీపీఐ, సీపీఎం, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు.





ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

ఆలూరు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆలూరు మండలంలో రాజకీయ సందడి నెలకొంది. 'మేము సైతం ఎన్నికల సమరానికి సిద్ధం' అంటూ సీపీఐ, సీపీఎం, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన రాజకీయ పార్టీలతో పాటు ఇతర పార్టీలు కూడా ఎన్నికల బరిలో నిలిచేందుకు ముందుకు రావడంతో స్థానికంగా రాజకీయ వాతావరణం వేడెక్కింది.

ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేసేందుకు వివిధ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు సమర్పించడంతో ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారుతోంది. తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామస్థాయిలో ప్రజల మద్దతు కూడగట్టడం, స్థానిక సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ఎన్నికల్లో విజయం సాధించాలని ఆయా పార్టీలు వ్యూహాలు రూపొందిస్తున్నాయి.

స్థానిక సంస్థల ఎన్నికలతో గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి. వివిధ పార్టీల అభ్యర్థులు బరిలోకి దిగడంతో రాబోయే రోజుల్లో ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కే అవకాశముంది. నామినేషన్ల దాఖలుతో ఆలూరు మండలంలో ఎంపీటీసీ ఎన్నికల పోటీకి రాజకీయ పార్టీలు సమాయత్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో భూపేష్, హనుమంతప్ప, షాకీర్, మైనా, గోవర్ధన్, చంద్రకాంత్ రెడ్డి, భాష, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడు ఎంపీటీసీ కాంగ్రెస్అభ్యర్థిగా వేల్పుల ఎలిజబెత్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:



నందికొట్కూరు కాంగ్రెస్ ఇంచార్జి తేనే నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పాములపాడు మండల అధ్యక్షులు సయ్యద్ షేక్ షా అలీ బలపరిచిన

పాములపాడు గ్రామ ఎంపీటీసీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వేల్పుల ఎలీజ బెత్ పాములపాడు ఎంపీడీవో కార్యాలయంలో తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

ఈ కార్యక్రమంలో పాములపాడు కాంగ్రెస్ నాయకులు వేల్పుల భాస్కర్ , నాగమ్మ,కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మ రాజు , జూపాడు బంగ్లా మండల మైనార్టీ మౌలాలి, షేక్ షావలి.

చిట్టి నాయుడు, రామ చంద్రబాబు,సయ్యద్ రహమతుల్లా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా పాములపాడు మండల అధ్యక్షులు సయ్యద్ షేక్ షా అలీ నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు టి షాజహాన్ బేగం... మాట్లాడుతూ "పాములపాడు మండల అభివృద్ధే తన లక్ష్యం. అని అని కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం శయశక్తులతో కృషి చేస్తానన్నారు కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు బలోపేతం చేస్తామన్నారు పేదలకు బడుగు బలహీన వర్గాల వారికి కాంగ్రెస్ పార్టీ ఎంతో మేలు చేసిందని గుర్తు చేశారు పేదలకు కాంగ్రెస్ పార్టీ తల్లి లాంటిది అన్నారు రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో తప్పకుండా విజయం సాధిస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని మళ్లీ ఆదరించాలని పిలుపునిచ్చారు నంది కొట్కూరు కాంగ్రెస్ ఇంచార్జి తేనే నాగరాజు,అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతాననీ. ధీమా వ్యక్తం చేశారు ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో గెలుస్తారని వారు పేర్కొన్నారు

# ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం, విజయవాడ.

**నామినేషన్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గుంపులుగా గుమిగూడటం నిషిద్ధం పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.**

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

ఎన్.టి.ఆర్. కమీషనరేట్ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, చట్టబద్ధంగా నిర్వహించేందుకు ఎన్.టి.ఆర్.పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా కఠినమైన పోలీస్ ఆంక్షలు అమలులో ఉన్నాయని ఎన్.టి.ఆర్. పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు, ఐ.పి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఎన్.టి.ఆర్.పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం పోలీసు (30 పోలీస్ యాక్ట్ ) చట్టం ఆంక్షలు అమలులో ఉన్నందున, పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు లేదా సభలు నిర్వహించరాదు.

నామినేషన్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో మరియు నామినేషన్ల సమయంలో అభ్యర్థులు, వారి మద్దతుదారులు గుంపులుగా చేరడాన్ని పూర్తిగా నిషేధించడమైనది. నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు నిబంధనల ప్రకారం పరిమిత సంఖ్యలో (1+2) వ్యక్తులను మాత్రమే అనుమతిస్తారు.

అభ్యర్థులు తమ నామినేషన్ల దాఖలు సమయాలను ముందుగానే స్థానిక పోలీసు అధికారులతో సమన్వయం చేసుకోవాలి. దీనివల్ల అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అవకాశం ఉంటుంది.

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తనా నియమావళి) అమల్లో ఉన్నందున, ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్నా, నామినేషన్ల ప్రక్రియకు ఆటంకం కలిగించినా వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయి.



ఎన్నికల ప్రక్రియను శాంతియుతంగా, పారదర్శకంగా ముగించేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు మరియు ప్రజలందరూ పోలీస్ శాఖకు పూర్తిగా సహకరించాలని ఎస్.వి. రాజశేఖర బాబు, ఐ.పి.ఎస్. విజ్ఞప్తి చేశారు.

# నామినేషన్ వేసిన జూటూరు-1 ఎంపీటీసీ అభ్యర్థి టేకూరి రామసుబ్బమ్మ

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

పాములపాడు మండలంలోని, జూటూరు-1 టిడిపి అభ్యర్థి టేకూరి.రామ సుబ్బమ్మ ఆమె కుమారుడు సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి నాగేశ్వరరావు, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, మండల నాయకులతో, రెండు గ్రామాల నాయకులతో, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేయడం జరిగింది.

మొదట ఎంపీటీసీ అభ్యర్థి టేకూరి.రామసుబ్బమ్మ, ఆమె కుమారుడు సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేష్ లు నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి కోల్సు ఆనందపురం గ్రామంలోని చర్చిలో ప్రార్థన, జూటూరు దేవాలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించి నామినేషన్ కి బయలుదేరడం జరిగింది.

ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాజ సేవకుడు & వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ మా కుటుంబం గత 40 సంవత్సరాలుగా ప్రజాసేవ కొరకు నిరంతరం కృషి చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు జూటూరు, కోల్స్ అనంతపురం గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఎంపీటీసీ అభ్యర్థి మా అమ్మ టేకూరి రామసుబ్బమ్మకు ప్రతి ఒక్కరు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అదేవిధంగా మండలంలోని మిగతా 11 స్థానాలలో టిడిపి ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించి, పాములపాడు మండల అధ్యక్షురాలుగా ఎంపిక చేయాలన్నారు. మా కుటుంబాన్ని గెలిస్తే మండల ప్రజలందరి రుణం తీర్చుకోవడానికి అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.



ఈరోజు పాములపాడు ఎంపీడీవో కార్యాలయంలో, నామినేషన్లు వేయడానికి వచ్చిన వేలాది మంది ప్రజలకు శ్రీ నారాయణరెడ్డి డిగ్రీ కాలేజ్ దగ్గర మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు మంచి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలకు భోజన వసతి కల్పించినందుకు అందరూ సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు అభినందనలు తెలియజేశారు. ఇంత పెద్ద ఎత్తున మండల ప్రజలకు భోజన ఏర్పాట్లు చేసిన గొప్ప మనసున్న మారాజుగా పేరు ప్రఖ్యాతలు పొందారు.

ఈ కార్యక్రమంలో జూటూరు, కోల్స్ ఆనందపురం గ్రామాల నాయకులు నాయిని మధుసూదన్ రావు, మాజీ సర్పంచ్ నాయిని సావిత్రమ్మ, నాయిని కృష్ణయ్య, నాయిని ఉపేంద్ర, సుద్ధమల్ల మనోహర్, అర్జున్ గౌడ్, బలిజ. శ్రీనివాసులు, షేక్.అబ్దుల్ హఫీజ్, మధు శేఖర్ యాదవ్, సుంకిరెడ్డి, కోల్స్ ఆనందపురం చంద్రపాల్, చర్చి పాస్టర్ గుండెపోగు ఏసన్న, పెద్దలు యోహాన్, ముర్తుజావలి, మాజీ ఉపసర్పంచ్ సలాం భాష, బషీర్ అహమ్మద్, నజువా భాష, అన్వర్ భాష, ఖాదర్ బాషా, కొల్లాపురం



గోపాలకృష్ణ, జి.గొల్ల శ్రీనివాసులు, షేక్.ఇస్మాయిల్, పి.నాగిరెడ్డి, అర్జున్ గౌడ్, బూత్ ఇంచార్జ్ లక్కసాని మధు గౌడ్, వజీర్ భాష, ఇమ్రాన్, రాజు యాదవ్, జగన్మోహన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, బోయ లోకేష్ నాయుడు, బాలిశ్వర్, బోయ మౌలాలి, తలారి శంకర్, పిక్కిలి సురేష్ రెడ్డి, పోగు మహేష్ బాబు, బోయ నాగేష్, మధు, ఖాజా బాషా, ఇదాయతుల్లా, అబ్దుల్ జిలాని, డ్రైవర్ మా భాష, జమాల్, వలి, ఖలీల్, షేక్.షఫీ, ముర్తుజావలి, షేక్.సికిందర్ భాష, షేక్.సర్దార్ భాష, షేక్.ఇబ్రహీం, షేక్.మౌలాలి, ముర్తుజావలి, ఆటో వలి, షేక్.మన్సూర్, మున్వర్ భాష, ఇస్మాయిల్, రఫీ, ఉస్మాన్ భాష, రోఫా అబ్దుల్లా, అబ్దుల్లా, మౌలా హుస్సేన్, డ్రైవర్ ముర్తుజా, డీలర్ హుస్సేన్ సాహెబ్, పెద్దవలి, గొల్ల.వెంకటస్వామి, గొల్ల.కృష్ణయ్య, చిన్న మదిలేటి, కపిలేశ్వరం రాజు, శేఖర్ యాదవ్, గొల్ల.గోపాలు, పాశం నాగిరెడ్డి, నారాయణరెడ్డి, పారుమంచాల కృష్ణ, పూజల.వెంకన్న, బలిజ.తిరుపాలు, తెలుగు.ఎల్లకృష్ణ, చాకలి.మల్లయ్య, సునీల్, అమర్నాథ్, జయచంద్ర, తదితర జూటూరు, కోల్స్ ఆనందాపురం గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు.



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

తొర్రూరు పట్టణంలోని స్థానిక అతిథి గృహంలో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు చిల్లా సహాదేవ్ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలువాల సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి గంధం చంద్రమూర్తి, మండల కార్యదర్శి పులుగుజ్జ మహేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. పండుగ సాయన్న పేద ప్రజల పక్షాన నిలిచి, అప్పటి సమాజంలో నెలకొన్న అన్యాయాలు, దోపిడీ, ఆధిపత్య ధోరణులకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యశాలి అని కొనియాడారు. సంపద, అధికారం కొందరి చేతుల్లోనే కేంద్రీకృతమై, పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలంలో సాయన్న అణగారిన వర్గాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. పేదల కష్టాలను తన కష్టాలుగా భావించి, వారికి సహాయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగిన ప్రజా వీరుడిగా ఆయనకు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు.

పండుగ సాయన్నను తెలంగాణ ప్రజలు పేదల పాలిట ఆశాజ్యోతిగా, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా గుర్తుంచుకుంటారని నాయకులు తెలిపారు. అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం, పేదలకు అండగా నిలిచే గుణం, సమాజంలో సమానత్వం ఉండాలనే ఆకాంక్ష ఆయన జీవితంలో కనిపిస్తాయని అన్నారు. ఆయన పోరాటం కేవలం ఒక వ్యక్తి పోరాటం మాత్రమే కాదని, అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు.

పండుగ సాయన్న చేసిన పోరాటాలు, ప్రజలకు అందించిన సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని నాయకులు అన్నారు. సమాజంలో ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, ఆయన చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.

చరిత్రలో మరుగునపడిన ప్రజా వీరుల జీవితాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని, పండుగ సాయన్న వంటి మహనీయుల పోరాటాలను పాఠ్యాంశాల్లోనూ, ప్రజా కార్యక్రమాల్లోనూ ప్రస్తావించడం ద్వారా యువతకు వారి సేవలను పరిచయం చేయవచ్చని అభిప్రాయపడ్డారు. పండుగ సాయన్న జయంతి వేడుకలను నిర్వహించడం ద్వారా ఆయన త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, సమాజంలో ఐక్యత, సేవాభావం, ఆత్మగౌరవం వంటి విలువలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొత్తూరు బ్రహ్మయ్య ముదిరాజ్, గుంటుక వెంకటేష్ ముదిరాజ్, కొండా వెంకన్న ముదిరాజ్, భాషబోయిన పూర్ణచందర్ ముదిరాజ్, చాట్ల సతీష్, కాగు నవీన్ ముదిరాజ్, రెడ్డబోయిన దిలీప్ ముదిరాజ్, పులుగుజ్జ మల్లయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పుంగనూరులో 34 ఎంపీటీసీ నామినేషన్లు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

పుంగనూరు కొత్తఇండ్లు మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ కేంద్రంలో రెండో రోజు గురువారం 34 నామినేషన్లు దాఖలైనట్లు సహాయ ఎన్నికల అధికారి అప్పాజీ తెలిపారు. వీటిలో టీడీపీ నుంచి 24, జనసేన నుంచి 9, బీజేపీ నుంచి ఒక నామినేషన్ దాఖలయ్యాయని, వైకాపా నుంచి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని ఆయన వెల్లడించారు. నామినేషన్ల ప్రక్రియ నేపథ్యంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ ఆదేశాల మేరకు పోలీసులు నామినేషన్ కేంద్రం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం కేంద్రంలోకి అనుమతిస్తున్నారు. అనుమతి ఉన్నవారినే లోపలికి పంపిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షించారు . ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు



**"సాగినంత కాలం నా అంత వాడు లేడందురు సాగకపోతే ఊరక చతికిలబడిపోదురు.**

**కండ బలముతోనే ఘనకార్యం సాధించలేడు**

**బుద్ధి బలము తోడైతే విజయాన్ని వరించగలడు.'**

ట్రైనెట్ న్యూస్ శశి మోహన కాంతి కిరణం...




ఇది ఒక సూక్తి కాదు ఒక జీవిత సత్యం. ప్రతి మనిషి గుర్తుంచుకోవాలి అని అనునిత్యం. ఇది మానవ స్వభావాన్ని, జీవిత సత్యాలను మరియు విజయావకాశాలను వివరించే లోతైన విషయం.

మనిషి జీవితం నిరంతరం ఒకేలాగా సాగదు. జీవిత గమనంలో ఎన్నో మార్పులు. జీవితం కొందరికి అనుకూలంగా ఉంటుంది మరికొందరికి ప్రతికూలంగా ఉంటుంది. అనుకూలంగా ఉండి అన్ని సాగినప్పుడు, మనిషి సంపద ,అధికారం ,కీర్తి ,విజయం వరుసగా వస్తున్నప్పుడు తానే శక్తిమంతుడనని , సమాజంలో తనను మించి ఎవడూ లేడని అన్నీ తన ఘనత వల్లనే అని, అహంకారం పెంచుకుంటాడు. తానే అందరికన్నా సుప్రీం అని విర్రవీగుతాడు. ఎదుట వారిని తక్కువ చేసి మాట్లాడుతాడు. ఇతరులు ఏదైనా సలహా ఇవ్వబోయినా వాటిని తిరస్కరిస్తాడు. పురాణాలలో చరిత్రలో ఎందరో రాజులు ,చక్రవర్తులు ,వ్యాపారవేత్తలు, నాయకులు ఈ అహంకారం వల్లనే పరాభవంపాలు అవుతారు. ఫలితం భంగపాటు, సర్వం నాశనం.అదే అనుకున్నది జరగనప్పుడు, పరిస్థితులు అనుకూలించనప్పుడు ఏమి చేస్తాము కర్మఫలం అని చతికిలబడి పోతాడు. కాలం ఎప్పుడు ఒకరికి దాసోహం అనదు. కాలం ,కర్మం కలిసి రాకుంటే రాజే సేవకుడు అవుతాడు సేవకుడే రాజవుతాడు. ఈ సత్యాన్ని ప్రతి ఒక్కడు అర్థం చేసుకోవాలి.

ఒక్కోసారి కాలం కలిసి రానప్పుడు, సంపదలన్నీ పోయినప్పుడు చిన్న కష్టానికే క్రుంగిపోతారు. ఏమీ చేయలేని అశక్తత ఏర్పడుతుంది. ఆత్మవిశ్వాసం పోతుంది. మనిషి నిస్సహాయ స్థితిలోకి వెళ్ళిపోతాడు. ఒక్కోసారి జీవితాన్ని కూడా కోల్పోతాడు.

ఈ రెండు స్థితులు మంచివి కావు. విజయం వచ్చినప్పుడు పొంగిపోకుండా అపజయం ఎదురైనప్పుడు కృంగిపోకుండా ఉండటమే స్థితప్రజ్ఞత. తెలివిగలవాడు ఎప్పుడు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సంపదను సంబంధాలను జాగ్రత్తగా కాపాడుకుంటాడు. ఒకవేళ తన జీవిత గమనంలో ఓడిపోయినా ఆ ఓటమిని ఒక పాఠంగా స్వీకరించి, మళ్లీ పుంజుకుంటాడు.

అందుకే ప్రతి మనిషి "అధికారం శాశ్వతం కాదు సంపద శాశ్వతం కాదు" అనే నిజాన్ని గ్రహించాలి కాలం అనుకూలంగా ఉన్నప్పుడు విజయాన్ని పరోపకార గుణాన్ని కలిగి ఉండాలి. అలా ఉన్నప్పుడు ఒకవేళ కాలం కలిసి రాకుంటే సమాజం అండగా నిలుస్తుంది. ఒకవేళ అహంకారంతో వీర్రవీగటమే కాకుండా బ్రతుకు నవ్వులపాలై, కోలుకోలేని దెబ్బ తింటారు.

ఈ వ్యాసం చాలా విస్తృతమైనది కనుక ,దీనిని ఇంకొక భాగంగా మీకు అందిస్తాను. లి

(ఇంకా ఉంది)

శుభోదయం ....శశిబాల

# కెత్ బచావో అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులు.

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:







హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, సెక్రెటరీ సురేంద్రమోహన్, గోపి, యాస్మిన్ భాష, వ్యవసాయ శాస్త్రవేత్తలు, కలిసి కెత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రారంభించడం జరిగింది.

మహబూబాబాద్ పట్టణం ఏటిగడ్డ తండా రైతు వేదికలో నుండి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర, పశువైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి, జినుగు మరియన్న, మార్కెటింగ్ అధికారి నరేందర్, భూగర్భ జల శాఖ అధికారి రవి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ ఇస్లావత్, రైతులు కృష్ణారెడ్డి, తదితర రైతు సహకార సంఘం నాయకులతో ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రస్తుత సూపర్ ఎల్నీనో ప్రభావం వల్ల వర్షాలు లేనందున అధిక నీరు ఉపయోగించే పంటలు (వరి) వచ్చే సీజన్లో వేయొద్దని, ఆరుతడి పంటలు, అపరాలు, కూరగాయలు, ఆయిల్ పామ్, తదితర వాణిజ్య పంటలు వేసి రైతులు నష్టపోకుండా అధిక లాభాలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని, మార్కెటింగ్ చేయు సందర్భంలో అన్ని విభాగాల వారు సమన్వయంతో కలిసి పనిచేయాలని చూపు సూచించారు, పత్తికి మంచి డిమాండ్ ఉన్నందున పత్తి కొనుగోలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు,

తెలంగాణ సంస్కృతిక సారధి బృందాల సభ్యుల చేత క్షేత్రస్థాయిలో రైతులకు అర్థమయ్యే విధంగా పాటల రూపంలో పంట మార్పిడి, ఆరుతడి పంటలపై అవగాహన కల్పించాలని, సూచించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని, సూచించారు.

జిల్లా నుండి సత్యనారాయణ, కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ లతో వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడారు, నూతన సాగు విధానం ఆరుతడి పంటలు, పంట మార్పిడి, ఆయిల్ పామ్ ఇతర అధిక డిమాండ్ ఉన్న తక్కువ నీటి వనరులతో పండే పంటలను పండించి రైతులకు ఆదర్శంగా నిలవాలని మంత్రి సూచించారు.

ఈ కార్యక్రమం అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర , మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకొని వరిని వేయకుండా ఇతర పంటల వైపు మొగ్గ చూపే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీలను ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు,

ప్రతి రైతు బాధ్యతయుతంగా ప్రస్తుత పరిస్థితులను అవగాహన కల్పించుకుని వాణిజ్య పంటలను పండించాలని అన్నారు,

జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశాల మేరకు జిల్లాలో క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి మెసేజ్ ల రూపం పాటలు ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా పంట మార్పిడి విధానంపై అవగాహన కల్పిస్తూ ఉన్నామని, మిషన్ వైవిధ్యం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ సాంస్కృతిక సారధి సభ్యులు ఆలపించిన పాటలు రైతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ అజ్మీరా శ్రీనివాస్, ఏవో తిరుపతిరెడ్డి, ఉద్యాన అధికారి ఏ జే శాంతి ప్రియదర్శిని,రైతు సంఘాల నాయకులు, ఇతర సంస్కృతిక సారధి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటరు నమోదు హెల్ప్‌డెస్క్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్





ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఇనుగుర్తి మండలంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఓటరు నమోదు హెల్ప్‌డెస్క్‌ను ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళి నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ రెడ్డిని గెలిపించేందుకు పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు.

పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.

అనంతరం పలు బాధిత కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అశోక్ గౌడ్ జిల్లా యూత్ అధ్యక్షులు సురేష్, రాష్ట్ర సోషల్ మీడియా ఆర్డినేటర్ శివ, స్థానిక సర్పంచ్ కుమార్,సర్పంచ్లు,మాజీ మండల అధ్యక్షులు, సతీష్,మండల నాయకులు, ఉపసర్పంచ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్, పండుగ సాయన్న స్ఫూర్తితో ఉమామహేశ్వరం ప్రాజెక్టు పనులుచేపట్టాలి.

## టీజేఏసీ ఆధ్వర్యంలో జయంతి సందర్భంగా నివాళులు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

ఆదివాసీ, గిరిజన హక్కుల కోసం పోరాడిన కొమరం భీమ్, బహుజన పోరుబిడ్డ పండుగ సాయన్న జయంతి సందర్భంగా అచ్చంపేట ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అమరవీరుల స్థూపం వద్ద వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ డివిజన్ యువజన సంఘం అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం మాట్లాడుతూ.. "జల్, జంగల్, జమీన్" నినాదంతో ఆదివాసీ, గిరిజనుల హక్కుల కోసం పోరాడిన వీరుడు కొమరం భీమ్ అని కొనియాడారు. అదేవిధంగా పాలమూరు బిడ్డ, బహుజన పోరాట యోధుడు పండుగ సాయన్న ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. నల్లమల ప్రాంత అభివృద్ధితోపాటు అచ్చంపేట, లింగాల, బల్మూరు, అమ్రాబాద్ మండలాలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు ఉమామహేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత రైతుల సాగునీటి అవసరాలను తీర్చడంతోపాటు ప్రజలకు తాగునీటి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు నిరంజన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్క బాలకృష్ణయ్య, భారత రాజ్యాంగ సమితి అధ్యక్షుడు విజయమోహన్, బీసీ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు మహబూబ్ అలీ, టీజేఏసీ నేత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పండుగ సాయన్న స్ఫూర్తితో ముందుకు సాగాలి ఎమ్మెల్యే : కూచుకుల రాజేష్ రెడ్డి



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:

ముదిరాజ్ ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పండుగల సాయన్న స్ఫూర్తితో ముందుకు సాగాలని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కేసరి సముద్ర ట్యాంక్ బండ్ మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పండుగ సాయన్న విగ్రహ స్థాపనకు ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండుగ సాయన్న విగ్రహ స్థాపన చేయడం అభినందనీయమని అన్నారు. ముదిరాజుల ముద్దుబిడ్డ సాయన్న ఆదర్శనీయులనీ ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేయాలని అన్నారు. ముదిరాజులకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటానని మీరు కూడా అండగా ఉండాలని నాగర్ కర్నూల్ లో అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు నీలం మధు ఈటెల రాజేందర్ వాకిటి శ్రీహరి అందరిని ఆహ్వానించి పెద్ద ఎత్తున నిర్వహించి అన్ని విధాలుగా సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సురేంద్ర వైస్ చైర్మన్ బాదం రమేష్ కౌన్సిలర్ అర్జునయ్య జేపీ చారి శంకర్ కాజా ఖాన్ నిజాముద్దీన్ మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు తిప్ప బాబు రాష్ట్ర నాయకులు జెట్టి ధర్మరాజు అత్యా కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు తిప్ప తిరుపతయ్య ఉపాధ్యక్షులు రుద్రయ్య చైర్మన్ గువ్వల వెంకటయ్య నాయకులు జంగయ్య శంకర్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయిసన్నిధిలో వైభవంగా శ్రీ గరికిపాటి ఆధ్యాత్మిక ప్రవచనం



**- ఆలయ ట్రస్ట్ చైర్మన్ మంచికంటి ధనంజయ ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమం**

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:




చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయిసన్నిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలు సాయినాథుని 108వ పుణ్యతిథి మహోత్సవాలు అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రముఖ ప్రవచనకర్త, మహా సహస్రావధాని, డాక్టర్ పద్మశ్రీ గరికిపాటి నరసింహారావు వారిచే విశేష ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా "యోగ సమాధి" అనే విశిష్ట అంశంపై గరికిపాటి నరసింహా రావు, తమ అద్భుత ప్రవచనామృతాన్ని భక్తులకు అందించారు. జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యులవారు రచించిన పవిత్ర నిరంజనాష్టకం ఆధారంగా వారి ప్రవచనం అనర్గళంగా సాగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవులు భక్తి మార్గంలో తమ మనసులను పరమాత్మునికి స్వాధీనం చేయాలని పిలుపునిచ్చారు. మనస్సులను నిష్కల్మషంగా భగవంతుని సేవలో లీనం చేయడమే నిజమైన నిరంజన మార్గమని స్పష్టం చేశారు. ప్రతీ యుగంలోనూ ఒక్కొక్క అవతారం ధరించిన పరమాత్ముడు, ఈ కలియుగంలో శ్రీ షిరిడీ సాయినాథుని వంటి సద్గురువు అవతారంలో వచ్చి భక్తులను తరింపజేస్తున్నారని తెలిపారు.

భగవంతుడు సర్వాంతర్యామి అయినప్పటికీ, హోమాలు మరియు యజ్ఞయాగాదులు నిత్యం జరిగే సాయిసన్నిధి వంటి పవిత్ర పుణ్యక్షేత్రాలలోనే ప్రత్యేకంగా ప్రకటితమవుతారని పేర్కొన్నారు. మానవులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, తమ నిత్య కర్తవ్యాలను క్రమశిక్షణతో నిర్వహిస్తూనే భగవంతుణ్ణి నిరంతరం స్మరించుకోవచ్చని భక్తులకు ఉపదేశించారు.

ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం భక్తులకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ వేడుకలో ఆలయ ఉత్సవ సమితి సభ్యులు కొమిరిశెట్టి వెంకటయ్య, కుంభం పుల్లారెడ్డి, ఊరే కృష్ణయ్య, తడకమళ్ళ శ్రీనులతో పాటు స్థానిక

త్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శుక్రవారం, అక్టోబర్,23, 2026
www.trinetnews.com

## టీడీఆర్ సేవలకు ఆధార్‌తో గుర్తింపు నిర్ధారణకు ప్రభుత్వం అనుమతి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**
టీడీఆర్ సేవలకు ఆధార్‌తో గుర్తింపు నిర్ధారణకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆస్తి యజమానులు, బిల్డర్లు, డెవలపర్లకు వర్తింపజేస్తున్నట్లు స్పష్టం చేసింది. రిజిస్ట్రేషన్, లాగిన్, దరఖాస్తుల ప్రక్రియలో ఆధార్ వినియోగించవచ్చని తెలిపింది. ప్రాపర్టీ డేటాబేస్‌తో ఆధార్ అనుసంధానానికి అవకాశం కల్పించింది. డీటీసీపీ , జీహెచ్ఎంసీ అధికారులకు ఆన్‌లైన్ అథెంటికేషన్ సదుపాయం కల్పించింది. నకిలీ గుర్తింపులు, మోసాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యమని రాష్ట్ర సర్కార్ పేర్కొంది. ఆధార్ అథెంటికేషన్ స్వచ్ఛందమేనని.. తప్పనిసరి కాదని స్పష్టంచేసింది. ఈ మేరకు జీవో నంబర్ - 255ను తెలంగాణ ప్రభుత్వం జారీ చేసింది.

## దసరా వేళ కొడంగల్‌లో ఆత్మీయ సందడి..
## ప్రజలు, నాయకులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ




**కొడంగల్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**
విజయదశమి దసరా పండుగను పురస్కరించుకుని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కొడంగల్‌లోని తన నివాసంలో నియోజకవర్గ ప్రజలు, స్థానిక నాయకులతో ఆత్మీయంగా సమావేశమయ్యారు. పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో ప్రజలు, నాయకులు ముఖ్యమంత్రిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తనను కలిసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరినీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు, నాయకులతో కొద్దిసేపు ముచ్చటిస్తూ పండుగ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. ముఖ్యమంత్రి తమ మధ్యే ఉండి ఆప్యాయంగా పలకరించడంతో ప్రజలు, నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. దసరా పండుగ నేపథ్యంలో ముఖ్యమంత్రి నివాసం ప్రజలు, నాయకుల



రాకపోకలతో సందడిగా మారింది. పండుగ ఆనందాన్ని పంచుకుంటూ సాగిన ఈ ఆత్మీయ కలయికతో కొడంగల్‌లో పండుగ వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారింది. ప్రజలు, నాయకులతో ముఖ్యమంత్రి గడిపిన ఈ ఆత్మీయ సమయం పండుగ వేళ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ఇంటర్ పరీక్షల టైం టేబుల్ విడుదల

**అమరావతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**
రాష్ట్రంలో ఇంటర్ పరీక్షల విడుదలయింది . వచ్చే ఏడాది ఫిబ్రవరి 24వ తేదీ నుంచి మార్చి 16వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. రెగ్యులర్, బ్యాక్ లాగ్ విద్యార్థులకు రోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 24 నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు, అలాగే ఫిబ్రవరి 25 నుంచి ద్వితీయ సంవత్సరం ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభమవుతాయని బోర్డు తెలిపింది. ప్రాక్టికల్ పరీక్షల విషయానికి వస్తే జనరల్ కోర్సుల విద్యార్థులకు ఫిబ్రవరి 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు. ఒకేషనల్ కోర్స్ లకు విద్యార్థులకు మాత్రం ఫిబ్రవరి 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రెండు సెషన్లలో ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే రెండో సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆదివారాల్లో కూడా కొనసాగనుందని ఇంటర్ బోర్డు కార్యదర్శి వి. రంజిత్ బాషా తెలిపారు. అయితే బోర్డు ప్రకటించిన ఈ టైం టేబుల్ తాత్కాలికం అని అధికారులు స్పష్టం చేశారు. ఏ రోజు ఏ సబ్జెక్టు పరీక్ష జరుగుతుందనే పూర్తి వివరాలతో కూడిన వివరణాత్మక టైమ్ టేబుల్ పిడిఎఫ్ రూపంలో విద్యార్థులకు, కళాశాలలకు అందుబాటులో ఉంచబడింది. విద్యార్థులు అధికారిక వెబ్సైట్ ద్వారా పరీక్షల సవివరమైన షెడూల్ను పరిశీలించి తమ సన్నాహాలను వేగవంతం చేసుకోవాలని సూచించారు.

## మల్లికార్జున నగర్ ట్రెజరర్‌గా ఉడుత శ్రీకాంత్ నామినేషన్
### – ఆశీర్వదించండి కాలనీ అభివృద్ధి చేసి చూపిస్తా : ఉడుత శ్రీకాంత్

**ట్రైనెట్ న్యూస్, అంబర్ పేట అక్టోబర్ 22 :**
బాగ్ అంబర్ పేట మల్లికార్జుననగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా ట్రెజర ర్ పదవికి గురువారం ఉడుత శ్రీకాంత్ నామి నేషన్ దాఖలు చేశారు. స్థానికంగా మంచి గుర్తిం పు ఉన్న శ్రీకాంత్, కాలనీ అభివృద్ధి, పార దర్శకమైన ఆర్థిక నిర్వహణ తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. నామినేషన్ సంద ర్భంగా కాలనీ పెద్దలు, యువకులు ఆ యనకు మద్దతు తెలిపారు. ఈ సంద ర్భంగా ఉడుత శ్రీకాంత్ మాట్లాడుతూ.. "కాలనీ వాసులందరి సహకారంతో, నిధులను సద్వినియోగం చేస్తూ మల్లికా ర్జుననగర్ అభివృద్ధికి కృషి చేస్తాను అని అన్నారు. ఎన్నికల నిర్వహణ అధికారి బి.నాగేష్ గౌడ్ కు, ప్యానల్



సభ్యులకు ఆయన నా మినేషన్ ను అందజేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కిశోర్, పసర కొండ కిశోర్, కుర్రేల్లి వెంకటేష్, వాస మహేష్, శివకు మార్, జి.రాజు యాదవ్, తేజతో పాటు సహచర బృందం సభ్య లు, కాలనీవా సులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆపరేషన్ సీల్‌తో మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ దిగ్బంధం
### నేర నియంత్రణే లక్ష్యం.. అర్ధరాత్రి విస్తృతంగా వాహన తనిఖీలు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**
నేర నియంత్రణ, ప్రజా భద్రతే లక్ష్యంగా మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ పరిధిలో పోలీసులు 'అపరేషన్ సీల్' పేరిట విస్తృత తనిఖీలు నిర్వహించారు. గురువారం రాత్రి 10 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు రెండు గంటల పాటు కమిషనరేట్ పరిధిలోని 54 ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టి, కీలక మార్గాలను దిగ్బంధించారు. ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో మొత్తం 1,098 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. నేరస్థుల కదలికలను గుర్తించడం, అనుమానాస్పద వ్యక్తుల సంచారాన్ని నియంత్రించడం, నేరాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా పోలీసులు ఈ తనిఖీలు చేపట్టారు. ప్రధాన రహదారులు, ముఖ్య కూడళ్లలో వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహించడంతో పాటు వాహనదారుల పత్రాలను పరిశీలించారు.

చోరీ వాహనాల గుర్తింపునకు చర్యలు

అపరేషన్ సీల్‌లో భాగంగా నిర్వహించిన వాహన తనిఖీల ద్వారా చోరీకి గురైన వాహనాలను గుర్తించడంతో పాటు సరైన పత్రాలు లేని వాహనాలపై కూడా దృష్టి సారించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలను పరిశీలిస్తూ నేర కార్యకలాపాలకు పాల్పడే అవకాశమున్న వారిపై నిఘా ఉంచినట్లు పేర్కొన్నారు.

విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యం

ప్రజలకు భద్రతపై భరోసా కల్పించడం, శాంతిభద్రతలను పటిష్టంగా నిర్వహించడం, నేరగాళ్లలో భయాన్ని కలిగించడం వంటి లక్ష్యాలతో అపరేషన్ సీల్ నిర్వహించినట్లు అధికారులు వివరించారు. ఇలాంటి ప్రత్యేక తనిఖీలతో కమిషనరేట్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ మరింత పెరుగుతుందని తెలిపారు. నేర నియంత్రణతో పాటు ప్రజా భద్రతను మెరుగుపరిచేందుకు పోలీసులు చేపట్టిన ఈ విస్తృత తనిఖీలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రాత్రివేళల్లో అనుమానాస్పద కదలికలను అరికట్టడం, అక్రమ కార్యకలాపాలపై నిఘా పెంచడం ద్వారా శాంతిభద్రతల పరిరక్షణకు మరింత పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసు అధికారులు వెల్లడించారు.

## –రైతుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లుగా మారింది ఎంపీ అరవింద్

**నిజామాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**
తెలంగాణలో రైతుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లుగా మారిందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులకు ఎకరానికి రూ.50 వేల పరిహారం ప్రకటించిన తర్వాతే క్రాప్ హాలిడే గురించి నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

నిజామాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఎంపీ ధర్మపురి అరవింద్ పలు విమర్శలు చేశారు. సాగునీటి ప్రాజెక్టుల డిజైన్ల మార్పుల వెనుక భారీ అవినీతి ఉందని ఆయన ఆరోపించారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఒకరినొకరు



కాపాడుకుంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు భవిష్యత్తులో కలవడం ఖాయమని అరవింద్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్ రాజకీయ భవిష్యత్తుపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ గడ్డం పెంచుకున్నంత మాత్రాన ముఖ్యమంత్రి కాలేరని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి వ్యవహారంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా 2029 ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను రాజకీయంగా గల్లంతు చేస్తామని ధర్మపురి అరవింద్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ సునామీ సృష్టిస్తుందని అన్నారు. ఏ పార్టీతోనూ పొత్తు ఉండదని ఆయన స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు. ముఖ్యంగా పసుపు రైతులకు క్వింటాల్‌కు రూ.50 వేల ధర లభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందుకు సంబంధించిన కార్యాచరణ అమలు చేస్తామని తెలిపారు. అవసరమైతే ఈ హామీపై బాండ్ పేపర్ రాసి ఇస్తానని అన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం సమష్టిగా కృషి చేయాలి
### – మంత్రి పొన్నం ప్రభాకర్‌నవంబర్ 6 లోపు అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22 :**
హైదరాబాద్ - రంగారెడ్డి - మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. నాంపల్లిలోని రెడ్ రోజ్ గార్డెన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిధిలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు పార్టీకి ఎంతో రాజకీయ ప్రాధాన్యత కలిగినవని తెలిపారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా భవిష్యత్తులో హైదరాబాద్ పరిధిలో జరిగే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని నిరూపించుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకుల సలహాలు, సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు చేసినట్లు తెలిపారు. అభ్యర్థి విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

నవంబర్ 6వ తేదీలోపు అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించే ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. పండుగలు ముగిసిన నేపథ్యంలో మరుసటి రోజు నుంచే పార్టీ



శ్రేణులు పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయి కార్యాచరణ చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ పరిధిలోని నియోజకవర్గాల్లో బూత్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, వివిధ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు తదితర అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటర్లుగా నమోదు చేయించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో విస్తరించి ఉన్న ఈ ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు సీనియర్ నాయకులకు బాధ్యతలు అప్పగించి, పీసీసీ నాయకులతో కలిసి రోజువారీగా ఓటరు నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా తాను, మంత్రి అజారుద్దీన్ తదితర నాయకులు క్షేత్రస్థాయి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతకు వేలాది ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వివిధ శాఖల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విజయాలను పట్టభద్రులకు వివరించడంతో పాటు, వారి సమస్యలను తెలుసుకుని పార్టీకి మద్దతు కూడగట్టాలని నాయకులకు సూచించారు. హైదరాబాద్ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. రాబోయే నాలుగైదు రోజుల పాటు జూబ్లీహిల్స్‌తో పాటు ఇతర నియోజకవర్గాల్లో పార్టీ నాయకులతో కలిసి పర్యటించి, పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ఎంపీ మల్లు రవి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, శ్రీ గణేష్, ఎమ్మెల్సీ బలమూరి వెంకట్, ఖైరతాబాద్, సికింద్రాబాద్, హైదరాబాద్ జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు, 15 అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు, పీసీసీ కోఆర్డినేటర్లు, పార్టీ ఫ్రంటల్ ఆర్గనైజేషన్లు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల సంక్షేమం కోసం అమిత్ షా నిరంతరం కృషి
### -రాష్ట్రీయ అమిత్ షా యువ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షుడు విక్రమ్ నాథ్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**
దేశ ప్రజల సంక్షేమం కోసం అమిత్ షా నిరంతరం కృషి చేస్తున్నారని రాష్ట్రీయ అమిత్ షా యువ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షుడు విక్రమ్ నాథ్ తెలిపారు. దేశ భద్రత కోసం నక్సలిజాన్ని నిర్మూలించడంలో అమిత్ షా క్రియాశీలక పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రీయ అమిత్ షా యువ సంఘటన్ హైద్రాబాద్ లో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సంఘటన్ రాష్ట్ర అధ్యక్షుడు విక్రమ్ నాథ్ నేతృత్వంలో నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు గురువారం హైదర్ గూడలోని ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేక్ కట్ చేసి అమిత్ షాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ బస్తీలలో పేద ప్రజలకు నిత్యావసర సరుకులు, విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు... ఆసుపత్రిఆవరణలోఅన్నదానకార్యక్రమంనిర్వహించారు . ఈ సందర్భంగా విక్రమ్ నాథ్ మాట్లాడుతూ, అమిత్ షా అచంచలమైన నిబద్ధత, దృఢమైన, సకాలంలో నిర్ణయాలు, యుద్ధ ప్రాతిపదికన తీసుకునే విధానం, భారతదేశాన్ని బలమైన, సురక్షితమైన దేశంగా






తీర్చిదిద్దడంలోకీలకపాత్ర పోషించారని కొనియాడారు. దేశంలో శాంతిభద్రతలను కాపాడటానికి, సేవ చేయడానికి ఆయన చేస్తున్న ప్రయత్నాలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ సమగ్రతను దెబ్బతీసేందుకు కొందరు కుట్రలు చేస్తూ... రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సేవా కార్యక్రమాల ద్వారా పేదలకు, విద్యార్థులకు అండగా నిలవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో సుమన్ సాయి వంశీ రాష్ట్రీయ అమిత్ షా యువ సంఘటన్ నాయకులు పాల్గొన్నారు.

## కత్తిపూడిలో రోడ్డు ప్రమాదం...నలుగురు భవానీలు మృతి,ఒకరికి తీవ్ర గాయాలు

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22: కత్తిపూడి:**
శంఖవరం మండలం కత్తిపూడి జాతీయ రహదారిపై గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు భవానీ మాలధారులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో భక్తుడు గాయపడినట్లు సమాచారం.

విజయనగరం జిల్లా డెంకాడ గ్రామం నుంచి 40 మంది భవానీ భక్తులు విజయవాడ కనకదుర్గమ్మ దర్శనానికి బస్సులో బయలుదేరారు. మార్గమధ్యంలో కత్తిపూడి వద్ద బస్సు బ్రేక్‌డౌన్ కావడంతో ఆగిపోయింది. ఈ క్రమంలో ఐదుగురు భక్తులు టీ తాగేందుకు రోడ్డు దాటుతుండగా, శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నుంచి విజయవాడకు వెళ్తున్న భవానీ భక్తుల స్కార్పియో వాహనం వారిని ఢీకొట్టింది.ప్రాథమిక సమాచారం ప్రకారం, స్కార్పియో డ్రైవర్‌కు క్షణకాలం నిద్రమత్తు రావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో డెంకాడ గ్రామానికి చెందిన సిరిగిడి ఎర్రయ్య (35), తంలింగాల సీతారాం (36),




తాటిపూడి వరప్రసాద్ (36), బోనుల రమణ (52) మృతి చెందినట్లు గుర్తించారు.

కత్తిపూడి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు భవానీ భక్తులు మృతి చెందారు. అమ్మవారి దర్శనానికి బయలుదేరిన భక్తులు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ, మృతుల కుటుంబాలకు ప్రతిపాడు నియోజవర్గ వైసిపి ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని అన్నవరం ఎస్సై హరిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అమ్మవారి దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోవడంతో భక్తుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక



# ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండడం వల్లనే పురస్కారాలు దక్కుతాయి – నటి, రచయిత్రి, దర్శకురాలు శ్రీజ సాదినేని

**సినిమా కథలు సిద్ధం - నటి, రచయిత్రి, దర్శకురాలు శ్రీజ సాదినేని**
**ఇక సినిమాలపై దృష్టి పెడతాను - నటి, రచయిత్రి, దర్శకురాలు శ్రీజ సాదినేని**
**-అవార్డులు అందుకున్నా అహంకారం లేకపోవడం వల్లనే పురస్కారాలు దక్కుతాయి - శ్రీజ సాదినేని**
**-పురస్కారాలు ఇచ్చేది ప్రతిభకి మాత్రమే- నటి, దర్శకురాలు శ్రీజ సాదినేని**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**
చిన్నతనం నుండి సన్మానాలు సత్కారాలు అలవాటుగా మారినా ఎప్పటికప్పుడు తన ప్రతిభను పెంచుకుంటూ మెరుగు పరచుకోవడం వల్లనే పురస్కారాలు దక్కుతున్నాయని రంగ స్థల, సినీ, టీవీ నటి, రచయిత్రి, దర్శకురాలు శ్రీజ సాదినేని అన్నారు. రవీంద్ర భారతిలో జరిగిన దుగ్గిరాల సోమేశ్వరరావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నటి, రచయిత్రి, దర్శకురాలు శ్రీజ సాదినేనికి దుగ్గిరాల సోమేశ్వర రావు ఆత్మీయ పురస్కారం అందజేశారు.
ఈ సందర్భంగా శ్రీజ మీడియాతో మాట్లాడుతూ అవార్డులు, పురస్కారాలు ఇచ్చేది మనం చేసిన పనికి మాత్రమే అని, వ్యక్తిగతంగా అది మన ఘనత అని విర్రవీగితే పతనం ప్రారంభం అవుతుందని, అది తెలుసుకుని మసలుకో గలగడమే నిజమైన పరిపక్వత అన్నారు. నలభై ఆరు నాటకాలకు దర్శకత్వం వహించినా, నూట ఇరవై ఐదు సినిమాలకు సహ రచయిత్రిగా, నాలుగు వందలకు పైగా సినిమాలకి డబ్బింగ్ చెప్పినా, మూడువేలకు పైగా అవార్డులు అందుకున్నా తనలో అహంకారం ప్రవేశించ లేదని అందుకే అందరూ తనను గౌరవించ గలుగుతున్నారని శ్రీజ తెలిపారు. మేడ ఎక్కేసాము కాబట్టి మెట్లు మర్చిపో కూడదని, ఎదిగే కొద్దీ ఒదిగి ఉండడం తనకు ఇష్టమని ఆమె అన్నారు.
సినిమా దర్శకత్వం తన అంతిమ లక్ష్యమని, తన దర్శకత్వంలో యాభై నాటకాలు పూర్తి అయ్యాక సినిమా దర్శకత్వంపై దృష్టి పెడతానని, ఇప్పటికే సినిమా కథలను సిద్ధం చేసుకుని ఉంచానని విజయనిర్మల గారు తనకు ఆదర్శమని శ్రీజ తెలిపారు. తనకు ఈ పురస్కారం అందించిన దుగ్గిరాల కుటుంబానికి, రసరంజని కార్యనిర్వాహక వర్గానికి, పాత్రికేయ మిత్రులకు ధన్యవాదములు తెలిపారు.

# సాహిత్య లోకం లో ధ్రువ తార ముదిగొండ శివ ప్రసాద్ప్రముఖుల నివాళి





**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 22:**
ఇటీవల మృతి చెందిన ప్రఖ్యాత చారిత్రక నవలా రచయిత ఆచార్య ముదిగొండ శివ ప్రసాద్ స్మృత్యంజలి సభ శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై గాన సభ నిర్వహణలో సాధన నరసింహా చార్య పర్యవేక్షణ లో జరిగింది పాట్నా హై కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నరసింహా రెడ్డి మాట్లాడుతూ ముదిగొండ భారతీయ ఆత్మ ను తన రచనలో శివ ప్రసాద్ ఆవిష్కరించారు అన్నారు భౌతికమైన ఆరోగ్య సమస్యలు లెక్క చేయక జాతి తెలుసుకోవాల్సిన పలు అంశాలు తన రచనల ద్వారా అందించిన మేధో రచయిత అని చెప్పారు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ సమాజాన్ని మానవత్వం తో అర్థం చేసుకొని రచనలు చేసిన శివ ప్రసాద్ తనకు అత్యంత సన్నిహితుడు అని చెప్పారు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య నిత్యానంద రావు మాట్లాడుతూ మూడు దశాబ్దాలు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ప్రొఫెసర్ గా శివ ప్రసాద్ పని చేసిన కాలం లో తను విద్యార్థిని అని గుర్తు చేసుకున్నారు అసాధారణ జ్ఞాపక శక్తి భాషా పాండిత్యం ఆయనను విశిష్ట స్థానం లో నిలిపింది అన్నారు కొన్ని నవలలకు తను లేఖకుడు గా పని చేసిన సందర్భం తెలిపారు శివ ప్రసాద్ దేశం లో ఎమర్జెన్సీ సమయం లో జైలు శిక్ష అనుభవించారు అని చెప్పారు ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ శివ ప్రసాద్ విశేష గ్రంథ అధ్యయనం చేసి గొప్ప పరిశోధనాత్మక నవలలు



రాయకలిగారూ అని చెప్పారు అధ్యక్షత వహించిన గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి మాట్లాడుతూ శివ ప్రసాద్ కు గాన సభ పట్ల విశేషమైన అభిమానం అని చెప్పారు ఆయన తన భార్య పేరిట ప్రతి ఏటా అవార్డ్ ప్రదానం చేసేవారు అని వారి కుమారుడు తో సంప్రదించి వారి పేరిట పురస్కారం ఏర్పాటు చేసే సూచన పరిశీలన చేస్తాము అని తెలిపారు వేదిక పై ప్రముఖ హాస్యావదాని శంకర నారాయణ కిన్నెర రఘురాం వంశీ రామరాజు జాగృతి సంపాదకుడు విజయ సారధి ఆచార్య కశిరెడ్డి వెంకట రెడ్డి సత్యవాణి సాహితీ కిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు తదితర ప్రముఖులు పాల్గొని శివ ప్రసాద్ తో తమ అనుబంధ విశేషాలు తెలిపారు

# సమకాలీన కళలకు ప్రోత్సాహం.. భారతీయ చిత్రకళా వారసత్వానికి గౌరవం

**న్యూఢిల్లీ: ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**
భారతీయ చిత్రకళ, ముద్రణా కళల్లో విశేష ప్రతిభ కనబరిచిన కళాకారులను గౌరవించే కార్యక్రమం దేశ రాజధానిలో ఘనంగా జరిగింది. లలిత కళా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 65వ జాతీయ కళా ప్రదర్శన, మూడవ ప్రింట్ బియన్నాలే ఇండియా--2026 అవార్డుల కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరై కళాకారులకు పురస్కారాలు అందజేశారు. కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సహా పలువురు ప్రముఖులు
ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
భారతీయ కళలకు సుదీర్ఘ చరిత్ర ఉంది. గుహాచిత్రాల నుంచి ఆధునిక చిత్రకళ వరకు కళాకారులు తమ సృజనాత్మకతతో సమాజంలోని భావాలు, ప్రకృతి అందాలు, మానవ




సంబంధాలు, చారిత్రక సంఘటనలను చిత్రాల్లో ప్రతిబింబిస్తున్నారు. సమకాలీన కళాకారులు కొత్త పద్ధతులు, విభిన్న మాధ్యమాలను ఉపయోగిస్తూ భారతీయ కళా ప్రపంచానికి కొత్త దిశలను పరిచయం చేస్తున్నారు.

# ఉత్తరాంధ్ర జానపద కళకు వెండితెరపై గుర్తింపు

**ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 22:**
ఉత్తరాంధ్ర జానపద కళా సంప్రదాయాన్ని ప్రతిబింబించే గరివిడి లక్ష్మి చిత్రంపై నటుడు రవితేజ ప్రశంసలు కురిపించారు. జానపద కళాకారిణి జీవితాన్ని, ఆమె కళా ప్రయాణాన్ని ప్రతిబింబించే ఈ చిత్రంలో ఆనంది నటనను ఆయన అభినందించారు. దర్శకుడు గౌరి నాయుడు జమ్ము, నిర్మాత కృతి ప్రసాద్‌తో పాటు చిత్రబృందాన్ని ప్రశంసించారు. ప్రాంతీయ కళలు, కళాకారుల జీవితాలు సినిమాల ద్వారా ప్రజలకు చేరువ కావడం సంస్కృతి పరిరక్షణకు దోహదపడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో తరతరాలుగా కొనసాగుతున్న జానపద కళారూపాలకు తగిన గుర్తింపు లభిస్తే యువతలోనూ వాటిపై ఆసక్తి పెరుగుతుందని కళాభిమానులు భావిస్తున్నారు









# మైసూరు దసరాకు జాతీయస్థాయి గుర్తింపు.. సాంస్కృతిక ఊరేగింపులో దేశ వైవిధ్యం



**మైసూరు: ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 22:**
కర్ణాటకలో ప్రసిద్ధి చెందిన మైసూరు దసరా ఉత్సవాలు ఈ ఏడాది దేశవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాజ సంప్రదాయాలు, అలంకరించిన ఏనుగుల ఊరేగింపు, సంగీత బృందాలు, జానపద నృత్యాలు, వివిధ ప్రభుత్వ విభాగాల శకటాలు వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. 2026 దసరా ఊరేగింపులో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొనడం ప్రత్యేకతగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన పది విభాగాలు, సంస్థల శకటాలు కూడా



ఊరేగింపులో భాగమయ్యాయి. భారత సాయుధ దళాలకు సంబంధించిన ప్రదర్శనలు సహా వివిధ అంశాలు దేశ వైవిధ్యాన్ని చాటిచెప్పాయి. మైసూరు దసరాకు చరిత్ర, ఆధ్యాత్మికత, కళలు సమానంగా ముడిపడి ఉన్నాయి. సంప్రదాయ సంగీతం, జానపద నృత్యాలు, శిల్పకళ, రంగురంగుల అలంకరణలు సందర్శకులకు భారతీయ వారసత్వాన్ని ప్రత్యక్షంగా అనుభవించే అవకాశం కల్పిస్తాయి.

# భారతీయ సంస్కృతికి అంతర్జాతీయ గుర్తింపు.. సంప్రదాయ కళల పరిరక్షణకు యువత ముందడుగు







**ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 22:**
భారతీయసంస్కృతి,సంప్రదాయకళలుప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంటున్నాయి. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన భారతీయ నృత్యాలు, సంగీతం, శిల్పకళలు, జానపద సంప్రదాయాలు నేటి తరానికి వారసత్వ సంపదగా నిలుస్తున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో సంప్రదాయ కళలను డిజిటల్ వేదికల ద్వారా ప్రపంచ ప్రేక్షకులకు పరిచయం చేసే అవకాశాలు పెరుగుతున్నాయి.

భరతనాట్యం, కూచిపూడి, కథక్, ఒడిస్సీ వంటి శాస్త్రీయ నృత్యాలతో పాటు కోలాటం, బుర్రకథ,ఒగ్గుకథ తోలుబొమ్మ లాటవంటిజానపద కళా రూపాలుభారతీయ సంస్కృతిలో విశిష్ట స్థానాన్ని కలిగి ఉన్నాయి. ప్రతి కళారూపం వెనుక ఒక ప్రాంత చరిత్ర, ప్రజల జీవన విధానం, ఆచార వ్యవహారాలు, సామాజిక సందేశాలు దాగి ఉంటాయి.

**భావితరాలకు వారసత్వాన్ని అందించాల్సిన బాధ్యత**
ప్రస్తుత తరంలోని విద్యార్థులు, యువ కళాకారులకు సంప్రదాయ కళలపై అవగాహన కల్పించడం అవసరం. పాఠశాలలు, కళాశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, స్థానిక కళాకారులను ఆహ్వానించడం, గ్రామీణ కళలకు వేదికలు కల్పించడం ద్వారా ఈ సంప్రదాయాలను సజీవంగా . కళాకారులకు తగిన ప్రోత్సాహం, శిక్షణ, ప్రదర్శన



అవకాశాలు లభిస్తే వారి ప్రతిభ మరింత విస్తృతంగా వెలుగులోకి వస్తుంది.
భారతీయ సంస్కృతి అనేది కేవలం గత చరిత్ర మాత్రమే కాదు. తరతరాలుగా కొనసాగుతున్న జీవన విధానం, కళాత్మక ప్రతిభ, సామాజిక విలువల సమాహారం. ఈ వారసత్వాన్ని కాపాడుతూ ఆధునిక తరానికి చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత.









Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136